


www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 22 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 90 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

మరో ముగ్గురు ఇరాన్ టాప్ కమాండర్ల హతం



# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక

విశాఖ తీరంలో యోగాసానాలు వేసిన లక్షలాది జనం

ప్రత్యేక అతిథిగా హాజరై యోగాసనాలు వుసిన ప్రధాని

యోగా ప్రపంచాన్ని ఏకం చేసిందని మోడీ వ్యాఖ్య





**విశాఖపట్టణం,జూన్21:** విశాఖలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. లక్షలాదిగా జనం తరలివచ్చి ఉత్సాహంగా యోగాలో పాల్గొన్నారు. కిలోటర్ల మేర యోగా చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. విశాఖ ఆర్కే బీచ్ వేదికగా అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకగా ముగిసింది. లక్షలాది మంది సాగర తీరానికి చేరుకుని యోగాసనాలు వేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర, రాష్ట్ర మంత్రులు సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు

# విదేశీ విద్య



**హైదరాబాద్,జూన్21:** అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద విదేశాల్లో విద్యనభ్యసించేందుకు ఇక నుంచి ఏడాదికి 500 మందికి అవకాశం కల్పించనున్నారు. అందుకు సంబంధించిన ఫైలుపై తెలంగాణ షెడ్యూల్డ్ కులాలు, గిరిజన అభివృద్ధి, దివ్యాంగుల, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ తొలి సంతకం చేశారు. సచివాలయంలో 2వ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రిగా శనివారం ఉదయం ఆయన బాధ్యతలను స్వీకరించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 844 మంది దివ్యాంగులకు రూ.5 కోట్లతో స్వయం ఉపాధి కల్పించే యూనిట్ల మంజూరు, అదేవిధంగా దివ్యాంగులకు స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి తద్వారా 2367 మందికి 3.50 కోట్లను పంపిణీ చేసే ఫైలుపై సంతకం చేశారు. అంబేద్కర్ ఓవర్సీస్ స్కీమ్ ద్వారా ఇప్పటివరకు ఏటా 210 మంది ఎస్సీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నతవిద్యా అభ్యాసానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నారు. ఇప్పుడు విద్యార్థుల సంఖ్యను 500 లకు పెంచారు. అందుకు సంబంధించిన ఫైలుపై కూడా

# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

## అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జూన్21:** భారాస ప్రభుత్వ హయాంలో భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే పనిలో ఉన్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ధరణితో సర్వనాశనం చేశారని అన్నారు. ఇప్పుడు అన్నీ సవరించి సక్రమమార్గంలో పెట్టే ప్రయత్నంలో ఉన్నామని అన్నారు.

రెవెన్యూ సదస్సులు ముగిసిన సందర్భంగా శనివారం అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14న భూ భారతి చట్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారని, దశలవారీగా ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో ఈనెల 3 నుంచి 20 వరకు మూడో విడతలో సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. ఈ మూడు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి తెలిపారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48వేలు, నల్గొండలో 42 వేల దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు.

## క్వారీ యజమానికి

# బెదరింపులు

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్..14 రోజుల రిమాండ్



## హైడ్రా అంటే

# కూల్చివేతలు కాదు

పర్యావరణహిత నగరాభివృద్ధికి కృషి

రుణాలు ఇచ్చేముందు బ్యాంకర్లు వివరాలు చూడాలి

హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ

**హైదరాబాద్,జూన్21:** సొంతింటి కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా సరి



## జనాభా పెరుగుదలే

# అభివృద్ధికి ఆటంకం

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక

యోగా ప్రాముఖ్యతను తెలియజేస్తూ.. ప్రపంచ రికార్డులు నెలకొల్పడమే లక్ష్యంగా యోగా ార్యక్రమాన్ని ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా ధానికి సీఎం చంద్రబాబు జ్ఞాపికను బహూకరించారు. అనంతరం ప్రధాని మోదీ ాట్లాడుతూ... 'అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగా పంచ దేశాలను ఏకం చేసిందని, ఆ ఘనత భారత్‌కు దక్కిందన్నారు. యోగా దినోత్సవ తిపాదనకు 175 దేశాలు మద్దతిచ్చాయి. 175 దేశాల్లో యోగా చేయడం సాధారణ విషయం ాదు. యోగా అనేది మానవతను పెంచే సామూహిక పక్రియ అన్నారు.. గత పదేళ్లలో కోట్ల మంది ీవితాల్లో యోగా వెలుగులు నింపింది.

ామగ్రామాల్లో యువకులు యోగాను అనుసరిస్తున్నారు. యోగాకు వయసుతో పనిలేదు.. యోగాకు హద్దులు లేవు' అని మోదీ అన్నారు. 'ప్రకృతి సౌందర్యానికి, ప్రగతికి చిరునామా విశాఖపట్నం. ప్రకృతిలో మనిషి భాగస్వామి అని యోగా గుర్తు చేస్తుంది. యోగాతో వ్యక్తిగత క్రమశిక్షణ అలవడుతుంది. యోగా ద్వారా నేను అన్న భావన మనంగా మారుతుంది. మనం అన్న భావన మానవత్వాన్ని పెంచుతుంది. ప్రపంచంలో అశాంతి, అస్థిరత పెరుగుతున్నాయి. యోగా వల్ల శాంతి స్థిరత్వం సాధించవచ్చు' అని మోదీ పేర్కొన్నారు. నెలన్నర రోజుల్లో యోగాంధ్రను విజయవంతం చేయడంలో మంత్రి లోకేశ్ పాత్ర కీలకమైందని.. కొత్త కార్యక్రమాల రూపకల్పనలో ఆయన చొరవ ప్రశంసనీయమని ఈ సందర్భంగా మోదీ కొనియాడారు. 'యోగా కేవలం వ్యాయామం కాదు.. అదొక జీవన విధానం. ఈ ఏడాది విశాఖలో యోగ దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం అద్భుతం' అని మోదీ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# హైడ్రా అంటే కూల్చివేతలు కాదు

ాసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యుయర్స్, రిజిస్టర్డ్ వాల్యుయర్స్ ౌండేషన్, ఎక్షు హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ట్రాన్స్‌ఫర్‌మేటివ్ ఎరాలో ాల్యుయేషన్' అంశంపై జరిగిన జాతీయ సదస్సులో రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని సంగించారు.

ుస్థిర వ్యాపారానికి హైడ్రా దోహదం చేస్తోందని అందరూ గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి ూసాలకు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో రియల్ ఎస్టేట్ సంస్థలతో ాటు, ఆ ఇంటికి రుణాలు ఇచ్చే ఆర్థిక సంస్థలు కూడా బాధ్యత వహించాలని రంగనాథ్ ూచించారు.గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. అంతకుముందు వెలసిన నివాస ప్రాంతాలతో ాటు, అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. హైడ్రా ర్పాటైన తర్వాత నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. హైడ్రా అంటే కూల్చివేతలు కాదు.. ర్యావరణ హితమైన నగరాభివృద్ధికి దోహదం చేసే సంస్థగా అందరూ గుర్తిస్తున్నారని వివరించారు. ర్వే నంబర్ ఒకటి చూపించి.. వేరే చోట ఇళ్ల నిర్మాణం చేపడుతున్నవారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తి విలువలను నిర్ణయించడంలో పారదర్శకత, నమ్మకం, కచ్చితత్వాన్ని నిర్ధరించడంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర చాలా కీలకమైందన్నారు. స్థిరాస్తుల విలువ నిర్ధరించడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత ఉపయోగంగా ఉన్నా.. క్షేత్రస్థాయి పరిశీలన కూడా అంతే ముఖ్యమన్నారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించి.. వరద ముప్పులేని నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలనేది

హైడ్రా లక్ష్యమని రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే చెరువులు, నాలాలు, పార్కులు, రహదారుల ఆక్రమణలను నిరోధించి.. ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడేందుకు హైడ్రా ప్రాధాన్యతనిస్తోందన్నారు. ఓఆర్ఆర్ పరిధిలో వెయ్యికి పైగా ఉన్న చెరువుల పునరుద్ధరణ జరిగి.. పార్కులన్నీ పచ్చగా ఉన్నప్పుడు పర్యావరణ సమతుల్యత సాధించగలుగుతామన్నారు.

# క్వారీ యజమానికి బెదరింపులు

ానుమకొండ,జూన్21: క్వారీ యజమాని మనోజ్ రెడ్డిపై బెదిరింపు కేసులో అరెస్టయిన ఎమ్మెల్యే పాడి ౌశిక్‌రెడ్డికి కాజీపేట రైల్వే కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. ఇరు వాదనలు విన్న జడ్జి ాగలీల సుస్మిత 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు కౌశిక్ రెడ్డిని ఖమ్మం జైలుకు రలించారు. పటిష్ట భద్రత నడుమ కౌశిక్ రెడ్డిని ఖమ్మం తరలించనున్నారు. అర్ధరాత్రి అరెస్ట్ నంతరం.. ఉదయం నుంచి సుబేదారి పీఎస్ దగ్గర హైడ్రామా కొనసాగతోంది. క్వారీ యజమాని ునోజ్ రెడ్డి కుటుంబ ఇప్పటికీ భయపడుతోందని ప్రభుత్వ అడ్వకేట్ తెలిపారు. మరోవైపు.. ఇది కక్ష ాధింపు కేసు గానే పరిగణించాలంటూ బీఆర్ఎస్ లీగల్ టీం వాధించింది. మొదట ఎఫ్ఐఆర్‌లో నాన్ ెయిలబుల్ సెక్షన్లు లేవంటూ డిఫెన్స్ లాయర్ వాదించారు. 308 సెక్షన్ 4ని తర్వాత మార్చి÷వ ేయడంతో నాన్ బెయిలబుల్ కేసుగా మార్చారని లీగల్ టీం కోర్టుకు వెల్లడించింది. కక్ష సాధింపు కేసు యినందున పాడి కౌశిక్ రెడ్డికి రిమాండ్ విధించవద్దని.. లీగల్ టీం వాదించింది. ఇరు వాదనలు విన్న కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. అంతకుముందు బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. శనివారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యేను హన్మకొండ సుబేదారి పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి వరంగల్ జిల్లా సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కమలాపూర్ మండలంలో గ్రానైట్ క్వారీ వ్యాపారిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఎమ్మెల్యేపై సెక్షన్ 308(2), (4), 352 కింద కేసు నమోదు అయ్యింది. మరోవైపు అక్రమంగా గ్రానైట్ క్వారీని నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తే అరెస్టులు చేస్తున్నారని, ఇదంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న నాటకం అంటూ కౌశిక్ రెడ్డి ఆరోపించారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని కోర్టులో హాజరుపరచే ముందు.. వైద్య పరీక్షల కోసం ఎంజీఎంకు తరలించారు. ఆస్పత్రిలోకి వెళ్లే ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు. 'ఎన్ని కేసులు పెట్టిన భయపడేది లేదు.. ఈ కాంగ్రెస్ సర్కార్ 20శాతం కమిషన్ సర్కార్.. పోలీస్ ఆఫీసర్ల దగ్గర కమిషన్స్ తీసుకుంటున్నారు ఎమ్మెల్యే నాగరాజు.. అక్రమ మైనింగ్ చేస్తున్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై చర్యలు తీసుకోకపోవడం హాస్యస్పదం..' అని వ్యాఖ్యానించారు. వైద్య పరీక్షల అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య కాజీపేట లోని రైల్వే కోర్టులో హాజరుపరిచారు. రైల్వే కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. పాడి కౌశిక్ రెడ్డి క్వారీ యజమానిని భయభ్రాంతులకు గురి చేశాడు.. కౌశిక్‌ను డిమాండ్ చేయాలంటూ ప్రభుత్వ న్యాయవాది వాదించారు. పాడి కౌశిక్ రెడ్డి బెదిరింపులతో మనోజ్ రెడ్డి కుటుంబం భయంతో ఉందని తెలిపారు. ఇది కక్ష సాధింపు కేసు గానే పరిగణించాలంటూ బీఆర్ఎస్ లీగల్ టీం వాదించింది.

# సింగరేణి ఆధ్వర్యంలో సంప్ స్టోరేజ్ పవర్ ప్లాంట్

## వ్యాప్‌కోస్ లిమిటెడ్ సంస్థకు బాధ్యతులు అప్పగింత

### సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వెల్లడి

ైదరాబాద్,జూన్21: వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఇప్పటికే థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్ ్లాంట్లను నెలకొల్పిన సింగరేణి సంస్థ మరో వినూత్న విద్యుత్ ఉత్పాదన ప్లాంట్ ఏర్పాటుకు ంగంలోకి దిగింది. సింగరేణి సంస్థ అప్పగించిన బాధ్యతల ప్రకారం వ్యాప్‌కోస్ లిమిటెడ్ సంస్థ ేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపు ఆధారంగా 500 మెగావాట్ల పంపుడు స్టోరేజ్ ప్రాజెక్ట్‌ని నిర్మించడానికి ంబంధించిన పూర్తి అధ్యయనం చేస్తోంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో రామగుండం-1 ఏరియాలో మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని ాటర్ సంపు ఆధారంగా పంప్డ్ స్టోరేజీ పవర్ ప్లాంట్‌ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి ంబంధించిన ప్రాథమిక అధ్యయనాలు పూర్తిచేసిన కంపెనీ సంపూర్ణ ప్రాజెక్ట్ రిపోర్ట్ ూపొందించడానికి వ్యాప్‌కోస్ లిమిటెడ్ అనే ప్రభుత్వ రంగ సంస్థకు బాధ్యతలను అప్పగిస్తూ లెటర్ ఫ్ అవార్డును అందజేసినట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఈ తరహా ప్రాజెక్ట్ ఇప్పటి వరకు ెలంగాణ రాష్ట్రంలో ఎవరూ చేపట్టలేదని సింగరేణి సంస్థ దీనిని ప్రయోగాత్మకంగా చేపట్టడమే కాక ిజయవంతంగా నిర్వహిస్తోందన్న నమ్మకం తమకు ఉందని అన్నారు. ఈ ఎ÷-లాంటును ఏర్పాటు ేయనున్న మేడిపల్లి ఓపెన్ కాస్ట్ సంపును, నిర్మాణ ప్రాంతాన్ని ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ంధనశాఖా మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సందర్శించారని, ఈ వినూత్న ప్రాజెక్టును చేపట్టడానికి ాష్ట్ర ప్రభుత్వం తరపున సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

ియోలాజికల్, జియోటెక్నికల్, హైడ్రాలజీ అధ్యయనాలతో పాటు సివిల్ డిజైన్లు, ఉత్పత్తి సామర్థ్య ంశాలు మెకానికల్, ఎలక్ట్రికల్ డిజైన్లు, పర్యావరణ సంబంధ అంశాలు, రక్షణ చర్యలు వంటి ిషయాలపై సమగ్ర అధ్యయనాన్ని జరిపి డీపీఆర్‌ను రూపొందించాల్సి ఉంటుంది. ఎ÷-లాంట్ ిర్మాణానికి పట్టే

ుమయం, నిర్మాణపు ఖర్చు, ప్లాంట్ పూర్తయిన తర్వాత ఇక్కడ ఉత్పత్తి అయ్యే విద్యుత్తు అమ్మకాలకు ల అవకాశాలు తదితర అనేక విషయాలను డీపీఆర్‌లో పొందుపరచనున్నారు. ప్రస్తుతం మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో సుమారు 157 మీటర్ల లోతున భారీ నీటి సంపు ఏర్పడి ఏడాది పొడుగునా భారీ రిమాణంలో నీరు నిల్వ ఉంటుంది. ఈ నీటిని ఉపరితలంపై నిర్మించనున్న దాదాపు ఇదే పరిమాణం ల మరో భారీ నీటి రిజర్వాయర్ లోకి పగటిపూట సోలార్ విద్యుత్ ద్వారా పంపింగ్ జరుపుతారు. ఈ ిధంగా పగటిపూట నింపిన నీటిని భారీ పైపుల గుండా రాత్రివేళ కిందికి పంపిస్తూ ఆ జల శక్తితో, ధ్యలో ఏర్పాటు చేసిన టర్బైన్లను తిప్పడంతో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. కింద ఉన్న నీటిని పైకి




పంపిణీ చేసి, అలా అక్కడ నిలువ చేసిన నీటిని కిందికి పంపి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. ఇలా చేయడాన్ని పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్ట్ అని పిలుస్తారు. మూతబడిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో గల భారీ నీటి సంపు, ఉపరితలంలో రిజర్వాయర్ నిర్మించడానికి ఖాళీ ప్రదేశ లభ్యతలు ఇక్కడ ఉండటంతో సింగరేణి మొత్తంలో ఈ ప్రాజెక్ట్‌ని ఇక్కడే ఏర్పాటు చేయాలని ప్రాథమిక అంచనాకు వచ్చారు. ప్రాజెక్ట్ వ్యయం సుమారు రూ.3000 కోట్ల వరకు ఉండవచ్చని అంచనా. అయినప్పటికీ 40 ఏళ్ల పాటు 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ పంప్డ్ స్టోరేజీ ఎ÷-లాంటు సింగరేణికి గట్టి ఆర్థిక పరిపుష్టిని కలిగిస్తుంది. వ్యాప్కోస్ లిమిటెడ్ సంస్థ డీపీఆర్ సిద్ధం చేయగానే నిర్మాణానికి సంబంధించిన టెండర్లు పిలిచే అవకాశం ఉంది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఛైర్మన్, ఎండీ ఎన్. బలరామ్‌తో పాటు డైరెక్టర్ ఈ అండ్ ఎండీ. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వీ.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ఎ÷-లానింగ్ కే. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్డీఎం సుభాని, జనరల్ మేనేజర్ సీపీపీ ఏ.మనోహర్, జనరల్ మేనేజర్÷నాన్స్ అండ్ అకౌంట్స్ ఎం. సుబ్బారావు, ఇంకా వివిధ విభాగాల కార్పొరేట్ జనరల్ మేనేజర్లు, ఏరియా, సంబంధిత జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు .

------

# ఎన్నికల సిసి ఫుటేజీ ఇవ్వడం కుదరదు

## రాహుల్ డిమాండ్‌ను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం

్యూఢిల్లీ,జూన్ 21: లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యల్ని ఎన్నికల సంఘ ర్గాలు త్రోసిపుచ్చింది. పోలింగ్ సందర్భంలోని సీసీ టీవీ ఫుటేజ్ బహిరంగ పర్చాలన్న రాహుల్ ిమాండ్ సరైందికాదని కూడా ఇసి అభిప్రాయం వ్యక్తం చేసింది. ఓటర్ల గోప్యత, వారి భద్రతా ుమస్యలకు సంబంధించి ప్రజాప్రాతినిధ్య చట్టం 1950/1951లో నిర్దేశిరచిన చట్టపరమైన స్థితికి, ుప్రీంకోర్టు ఆదేశాలకు ఇది విరుద్ధమని చెబుతున్నారు. ఏదైనా సమూహం లేదా వ్యక్తి, ఓటర్లను ులభంగా గుర్తించడానికి వీలుగా ఫుటేజ్‌ను బహిర్గత పర్చడంవల్ల ఓటు వేసిన ఓటర్లు, ఓటు వేయని ారు ఇద్దరూ సామాజిక వ్యతిరేకుల ఒత్తిడి, వాళ్ల నుంచి వివక్ష, బెదిరింపులకు గురవుతారని ెలిపింది. అంతేకాదు, ఉదాహరణకు ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీకి ఒక నిర్దిష్ట బూత్‌లో తక్కువ ఓట్లు స్తే, అఅ÷ఎ ఫుటేజ్ ద్వారా ఏ ఓటరు ఓటు వేశారో, ఏ ఓటరు ఓటు వేయలేదో సులభంగా ర్తించగలుగుతుంది. ఆ తర్వాత, ఓటర్లను వేధించవచ్చు లేదా బెదిరించవచ్చు అని ఎన్నికల సంఘం ర్గాలు అంటున్నాయి. కాగా, తాజాగా జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పక్రియలో అవకతవకలు





పోలింగ్ పక్రియకు సంబంధించిన సీసీ ఫుటేజీలను బహిరంగ పర్చాలని రాహుల్, కేంద్ర ఎన్నికల సంఘాన్ని రాహుల్ డిమాండ్ చేశారు. ఇలా ఉండగా, ఎన్నికల ఫలితంపై 45 రోజుల్లోగా ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే సదరు ఎన్నికల పక్రియకు సంబంధించిన సీసీటీవీ కెమెరా రికార్డింగ్‌లు, వెబ్ కాస్టింగ్ , వీడియో ఫుటేజ్‌లను తొలగించాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం సూచించింది. దీనికి సంబంధించి ఆయా రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులకు మే 30న ఎన్నికల సంఘం లేఖలు పంపింది. ఈ నేపథ్యమే ప్రస్తుత చర్చకు దారితీసింది. అయితే, ఈ విషయంపై రాహుల్ గాంధీ తన స్టాండ్‌ను పలు సందర్భాల్లో సమర్థించుకుంటున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని, ప్రజాస్వామ్యం రిగ్గింగ్‌కు గురైందని ఆరోపిస్తున్నారు. బీజేపీ ఓడిపోయే అవకాశం ఉన్నప్రతి చోట ఇలాగే జరుగుతోందని.. త్వరలో బీహార్‌లోనూ ఆ పార్టీ ఇదే చేయబోతుందని రాహుల్ జోస్యం చెబుతున్నారు.

# భ్రష్టుపట్టిన రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన

రెవెన్యూ సదస్సులకు ముందురోజే ఆయా గ్రామాల్లో రైతులకు ఉచితంగా దరఖాస్తులు ఇచ్చామని, ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వచ్చి ఎలాంటి రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించారని వివరించారు. స్వీకరించిన వాటికి రశీదులు అందజేయడం జరిగిందని, వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటివరకు 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## 500 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విదేశీ విద్య

మంత్రి సంతకం చేశారు. అదేవిధంగా మేడారం జాతరలో ఏర్పాట్లకు సంబంధించిన రూ.45 కోట్ల పనులకు, రూ.79.61 కోట్లతో గిరిజన విద్యాలయాల మరమ్మతు పనులకు, మినీ గురుకులాల నిర్వహణకు 17.18 కోట్లను, అదేవిధంగా ఐఐటీ, నీట్‌లో ర్యాంకులను సాధించిన 100 మంది గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించేందుకు ఆమోదం తెలిపారు. అనుమతులు మంజూరు చేశారు. బాధ్యతలను స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, సంజయ్‌కుమార్, ధర్మపురి నియోజకవర్గ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.

# జనాభా పెరుగుదలే అభివృద్ధికి ఆటంకం

న్యూఢిల్లీ,జూన్21: ఆర్థికంగా దేశం బలపడకపోవడానికి దేశ జాభా కారణమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అభిప్రాయపడ్డారు. తలసరి ఆదాయం విషయంలో ప్రపంచంలో తొలి పది దేశాల్లో భారత్ ఎందుకు లేదని అడిగిన ఓ ప్రశ్నకు స్పందిస్తూ.. దేశ జనాభా ఇందుకు కారణమన్నారు. జనాభా నియంత్రణను భాషా లేదా మతపరమైన సమస్యగా కాకుండా ఆర్థిక సమస్యగా చూడాలన్నారు. చాలా అభివృద్ధి జరుగుతున్నా.. ఫలితాలు మాత్రం అందరికీ అందడం లేదన్నారు. ఇందుకు జనాభా పెరుగుదలే కారణమన్నారు. గత రెండు పర్యాయాల్లో మోదీ ప్రభుత్వం సాధించిన అనేక విజయాలను ఈ సందర్భంగా గడ్కరీ ప్రస్తావించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తన పాత్రపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 11 ఏళ్లలో చూసింది కేవలం న్యూస్ రీల్ మాత్రమేనని, అసలైన సినిమా ఇంకా మిగిలే ఉందని వ్యాఖ్యానించారు. ఏదేమైనా తాను చేయాల్సిన పనులను పార్టీ నిర్ణయిస్తుందని, ఏ బాధ్యతలు అప్పగించినా నిర్వర్తించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. 'ఇప్పటివరకు చూసిందంతా న్యూస్ రీల్ మాత్రమే. అసలైన సినిమా ఇంకా ప్రారంభం కాలేదు. కార్యకర్తలు ఏం చేయాలి, బాధ్యతలు ఏంటనే విషయాన్ని పార్టీ నిర్ణయిస్తుంది. పార్టీ అప్పగించిన బాధ్యతలను నేను నిర్వర్తిస్తా. ఇటీవల రోడ్ల పనుల కంటే వ్యవసాయం ఇతర సామాజిక కార్యక్రమాలపై నేను ఎక్కువగా దృష్టి సారిస్తున్నా' అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. 11ఏళ్ల మోదీ పాలన గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన గడ్కరీ.. విదర్భలో రైతుల ఆత్మహత్యలను ఆపేందుకు కృషి చేయాలన్నదే తన కోరిక అన్నారు.

# విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

## మరో ముగ్గురు ఇరాన్ టాప్ కమాండర్ల హతం



టెహ్రాన్,జూన్21: ఇరాన్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులతో విరుచుకుపడుతోంది. ఈ దాడుల్లో ఇప్పటికే పలువురు కీలక నేతలు, అణు శాస్త్రవేత్తలను కోల్పోయిన ఇరాన్ తాజాగా మరో ముగ్గురు టాప్ కమాండర్లను కోల్పోయింది. దీంతో ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కు గట్టి దెబ్బ తగిలింది. ఈ దాడుల్లో మృతి చెందిన కమాండర్లలో ఇరాన్ ఖుద్స్ ఫోర్స్ ఆయుధ సరఫరా విభాగం కమాండర్ బెహ్నామ్ షాహ్‌రియారీ కూడా ఉన్నట్టు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. ఇజ్రాయెల్ సరిహద్దు నుంచి 1,000 కిలోమీటర్ల దూరంలోని పశ్చిమ ఇరాన్‌లో బెహ్నామ్ షాహ్‌రియారీ నడుపుతున్న వాహనంపై బాంబు దాడి జరపడంతో అతను హతమైనట్టు ఐడీఎఫ్ ధ్రువీకరించింది. ప్రాక్సీలకు ఇరాన్ ఆయుధాల స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను పర్యవేక్షించడంలో ఇతను కీలకవ్యక్తిగా ఉన్నట్టు తెలిపింది. లెబనాన్‌లో హెజ్‌బుల్లా, గాజాలో హమాస్, యెమెన్‌లో హౌతీ మిలీటియాకు నేరుగా ఆయుధాల సరఫరాలో ఇతని ప్రమేయం ఉంది. ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణల్లో ఇజ్రాయెల్ పౌరులు, సైనిక బలగాలపై ప్రయోగించిన రాకెట్లు, క్షిపణులను సరఫరా చేయడంలో సాహ్‌రియారీ పాత్ర కీలకమని ఐడీఎఫ్ తెలిపింది. కాగా, ఇజ్రాయెల్ శనివారం ఉదయం జరిపిన మరో దాడిలో ఖుద్స్ ఫోర్స్ పాలస్తీనా డివిజన్ హెచ్ సయీద్ ఇజాదీ మరణించాడు. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న మమాస్ మారణహోమానికి పాల్పడడానికి ముందు ఈ ఘటనకు ఎ÷-లానింగ్, వనరుల సరఫరా వంటివి ఇజాదీ చేసినట్టు ఐడీఎఫ్ ఒక ప్రకటనలో తెలిపింది. శనివారంనాడే ఇరాన్‌కు చెందిన మరో కమాండర్ అమిన్ పౌర్ జోడకీ కూడా హతమైనట్టు పేర్కొంది. ఐఆర్‌జీసీ సెకెండ్ డ్రోన్ యూనిట్‌కు ఇతను డిప్యూటీ కమాండర్‌గా ఉన్నట్టు తెలిపింది. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఈ దాడులు చేపడుతోంది.

# ఇరాన్‌పై ఇజ్రాయిల్ దాడులు సమర్థనీయం కాదు

## భారత్ దౌత్యనీతిని ప్రదర్శించాలి : సోనియా

న్యూఢిల్లీ,జూన్ 21

: ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఖండించారు. మోదీ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, ఇరాన్ విషయంలో భారత్ మౌనం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇరాన్ - ఇజ్రాయెల్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతపై సోనియా గాంధీ స్పందించారు. భారత్ చారిత్రక నైతిక స్థైర్యాన్ని కోల్పోయిందని.. మానవ హక్కుల ఉల్లంఘనలపై మౌనం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మానవతా బాధ్యతను గుర్తు చేశారు. ఈ మేరకు సోనియా గాంధీ ఓ వ్యాసం రాశారు. దాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్‌లో పంచుకున్నారు. ఇరాన్ భారతదేశానికి మిత్ర దేశమని, ఇరు దేశాల మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ బాగానే ఉన్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఇరాన్-భారత్ మధ్య స్నేహానికి ఉదాహరణగా.. 1994 నాటి జమ్మూ కశ్మీర్ సమస్యను గుర్తు చేశారు. 1994లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌లో కశ్మీర్ అంశంపై భారతదేశాన్ని విమర్శించే తీర్మానాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని నిరోధించడంలో ఇరాన్ సహాయపడిందన్నారు. గత కొన్ని దశాబ్దాలుగా భారత్- ఇజ్రాయెల్ మధ్య వ్యూహాత్మక సంబంధాలు బలపడుతున్నాయని సోనియా గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితిలో.. శాంతి, సంభాషణల వారధిగా మారడానికి భారతదేశానికి దౌత్య శక్తి, నైతిక బాధ్యత ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక వియుక్త సూత్రం కాదని, పశ్చిమాసియా దేశాలలో నివసిస్తున్న.. పౌరులందరి భద్రతకు సంబంధించిన విషయం అని స్పష్టం చేశారు. వారి భద్రతను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం విదేశీ దౌత్యంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్ పై హమాస్ జరిపిన దాడిని సోనియా గాంధీ ఖండించారు. హమాస్ పై ఇజ్రాయెల్ జరిపిన ప్రతీకారం.. భయంకరమైనదిగా, అసమానమైనదిగా అభివర్ణించారు. ఈ దాడిలో ఎన్నో ఇళ్ళు, కుటుంబాలు, ఆసుపత్రులు నాశనమయ్యాయని.. 55,000 మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఇంత భయంకరమైన దాడిని చూసి కూడా భారత్ మౌనంగా ఉండట కూడదన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంలో భారత్ కల్పించుకోకపోవడాన్ని ఆమె విలువ లొంగుబాటుగా ఉన్నదని విమర్శించారు. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి, అందుబాటులో ఉన్న అన్ని దౌత్య మార్గాలను అనుసరించాలని ఆమె సూచించారు.

# ఎన్టీపీసీ రామగుండంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు







**జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

ఎన్టీపీసీ రామగుండం జ్యోతి నగర్ టౌన్షిప్ అం బేద్కర్ పార్కులో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిశోధన మరియు అభివృద్ధి విభాగం కార్యనిర్వాహక సంచాలకుడు చంద్రన్ కుమార్ సమంత, దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంత నాయకత్వం వహించారు.

ముఖ్య అతిథుల చేతుల మీదుగా దీపప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడిన. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రన్ కుమార్ సమంత, యోగాను సంవత్సరంలో ఒక్కరోజు మాత్రమే పాటించకుండా, ప్రతి రోజూ జీవితంలో భాగంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. శరీరానికి, మనసుకు పరిశుద్ధతను అందించే యోగా సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని ఆయన వివరించారు.

యోగా దినోత్సవానికి మొగ్గుటగా, జూన్ 14 నుండి 20 వరకు ఉద్యోగుల కోసం ఏడురోజుల యోగా శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న చిన్నారులు తమ శిక్షణలో నేర్చుకున్న ఆసనాలను వేడుక సందర్భంగా ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా పాల్గొన్నారు. వీరిలో ఉమ్మడి సంచాలకులు, విభాగాధిపతులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సంక్షేమ సంఘం సీనియర్ సభ్యులు, నిదర్శనంగా ఈ వేడుక విజయవంతంగా నిర్వహించబడింది.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్:

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శనివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో ని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణమందు గల అమరవీరుల స్తూపం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ (14) వర్ధంతి తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా నిర్వహించారు.

జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి మలి చివరి దశ ఉద్యమకారులు ఉద్యమ కారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ సార్ విద్యార్థి దశ నుంచి మరణించే వరకు పరితపించిన మహానేత అని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో పెట్టిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు పోరం పెద్దపల్లి జిల్లా ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, ఉద్యమకారులు కదరా కళాధర్ రెడ్డి, చందుపట్ల ప్రతాపరెడ్డి, ఎన్ మల్లీశ్వరి, పూల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా తాడవేన శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్:**

రామగిరి పోలీసుస్టేషన సబ్ఇన్సపెక్టర్గా తాడవేన శ్రీనివాస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ పెట్టం చంద్రకుమార్ సీసీర్ బి రామగుండం పోలీసుస్టేష నకు బదిలీపై వెళ్ళారు.

# అర్జీ 1 ఏరియాలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా–1 లోని స్థానిక గోదావరిఖని ప్రాంగణం, జీఎం కాలనీలో గ్రౌండ్ నందు సామూహిక యోగా కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఆర్జీ–1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్ మరియు సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరు అయి జ్యోతి ప్రజ్వలన చేసి సామూహిక యోగ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగింది.

ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్జీ–1 జీఎం డి.లలిత్ కుమార్ మాట్లాడుతూ ఆర్జీ.1 ఏరియాలో తొలిసారిగా ఇంత మందితో సామూహిక యోగ కార్యక్రమం నిర్వహించటం ఇదే తొలిసారి అని సుమారు 875 మంది పైలెటుకు మంది హాజరుకావటం జరిగింది. మరియు గనులు డిపార్ట్మెంట్ లలో కలిపి మొత్తం ఈరోజు 1763 మందితో ఇంత పెద్ద మొత్తంలో సింగరేణి ఉద్యోగులకు, సూపర్ వైజర్స్, అధికారులకు, యూనియన్ ప్రతినిధులకు మరియు స్కూల్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉదయమే హాజరు అయి అందరు కలిసికట్టుగా సామూహిక యోగా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయటం జరిగిందని అన్నారు. యోగ ప్రతీ ఒక్కరు నిత్య జీవితంలో ఒక్క గంట సమయం కెటాయిస్తే ఏలాంటి జబ్బులు దరిచేరవని యోగా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని యోగా ద్వారనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధింస్తుందని ఇట్టి యోగా ద్వారా భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభించినదని సంస్థలో పని చేయుచున్న ఉద్యోగులు వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నదని సింగరేణి సంస్థ చైర్మన్ %c% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐ.ఆర్.ఎస్) గారు ఇట్టి కార్యక్రమం సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం సంతోషించదగిన విషయమని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా యోగా బహుళ ప్రాచుర్యం పొంది నేడు ఆరోగ్య ప్రధాయినిగా నిలుస్తున్నదని దీనిని అందరు ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా శిక్షణ ఆచరించి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు.ఇట్టి యోగా కార్యక్రమంలో యోగా అవగాహన కొరకు యోగా ప్రదర్శనలో భాగముగా స్టేజి మీద అన్నపూర్ణ యోగా మాస్టర్ శిష్యులతో పాటు ఆర్జీ–1 సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ సేవా అధ్యక్షురాలు యోగా ఆసనములు వేయడం కొన మెరుపు మరియు హర్షించదగ్గ విషయం. ఇట్టి సామూహిక యోగా కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నా వారందరిని జీఎం గారు అభినందించారు. ఈ సందర్భంగా యోగ గురువులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా సన్మానం చేసి బహుమతులను అందజేయడం జరిగింది.



ఇట్టి కార్యక్రమంలో సింగరేణి హైస్కూల్, సేయింట్ పాల్ హైస్కూల్, శ్రీరామ విద్యానికేతన్ హైస్కూల్, వివేకానంద హైస్కూల్, జెడ్.పి.హెచ్.ఎస్ గాంధీనగర్ గర్ల్స్ హై స్కూల్, గుడ్ మార్నింగ్ స్కూల్ విద్యార్థులు ఆలాగే ఆర్జీ–1 ఏరియాలోని జిడికే, 1%ం3,2ం2ు%, 11 ఇంక్లైన్ ఓసి- 5 మరియు వివిధ డిపార్ట్మెంట్ మెంట్స్ లలో ఉద్యోగులచే సామూహిక యోగ కార్యక్రమములు నిర్వహించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎస్.మధుసూదన్, యస్.ఓ.టు జీఎం గోపాల్ సింగ్, ఏఐటియుసి నాయకులు రంగు శ్రీను, సిఎంఓఏఐ ప్రతినిధి మల్లేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు నాగేశ్వర్ రావు, దాసరి వెంకటేశ్వర్ రావు, ఏసియంవో డాక్టర్ అంబిక, శివ నారాయణ, అంజనేయులు, అంజనేయ ప్రసాద్, జితేందర్ సింగ్, వర ప్రసాద్, నాగుల వేణు, సీనియర్ పి.ఒ .శ్రావణ్ కుమార్, హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, యోగ శిక్షకులు అన్నపూర్ణ, లక్ష్మీనారాయణ, బాలయ్య, జ్యోతి, శారద, జ్యోతి,రవి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ భారతి విద్యాసంస్థల్లో యోగాడే కార్యక్రమాలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్.**



అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని విశ్వభారతి నవోదయ సెయింట్ జోసెఫ్ పాఠశాలల్లో శనివారం యోగ నిర్వహకుల ఆధ్వర్యంలో యోగ డే కార్యక్రమాలు ఘనంగా జరిగాయి . ఈరోజు అందరు విద్యార్థుల చేత యోగ ఆసనాలు , సూర్య నమస్కారాలు బ్రీతింగ్ ఎక్సర్సైజులు చేయించి యోగా యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వభారతి హైస్కూల్లో వికాస తరంగిణి సభ్యుల ఆధ్వర్యంలో , సెయింట్ జోసెఫ్ నవోదయ లో కుసుమ యోగ మాస్టర్ ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతు యోగ మానసిక శారీరక పరిస్థితులను సమత్వంచేస్తుందని , యోగాకు భారతదేశం పుట్టిన ఇల్లు అని వేల సంవత్సరాల నుండి భారత దేశంలో ఋషులు మునులు యోగ ద్వారా జ్ఞానాన్ని సంపాదించి పంచారని తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్, తిరుపతి గౌడ్ ,ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్టిపిసి కేంద్రీయ విద్యాలయంలో నషా ముక్తి భారత్...



## హాజరైన పోలీస్ కమిషనర్

జ్యోతి నగర్ ఎన్టిపిసి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు యాంటీ నార్కోటిక్ బ్యూరో వింగ్ వారి ఆదేశాల మేరకు బి"నషా ముక్త్ భారత్బి,యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ లిమిటెడ్ టి పి సి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేంద్రీయ విద్యాలయంలోని లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ మరియు మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరైన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., గారు విద్యార్థులతో మాట్లాడి మత్తు పదార్థాల వినియోగం వలన కలుగు నష్టాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిపి గారు మాట్లాడుతూ.... రాష్ట్రవ్యాప్తంగా నషా ముక్త్ భారత్, యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూ బానిసలుగా మారుస్తు యువత భవిష్యత్తు నాశనం చేస్తున్నారన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ సూచించారు. చిన్న వయసులోనే అవగాహన కల్పించడం ద్వారా విద్యార్థులు మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి దూరంగా ఉంటారన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై



మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పిల్లలకు యోగా సాధన వలన ఉపయోగాలు, యోగ సాధన ద్వారా ఆరోగ్యం కాపాడుకోవడంతో పాటు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటామని తెలిపారు. సీపీ గారితో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా యోగాసనాలు సాధన చేశారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శోభన్ బాబు, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, సిసి హరీష్, పోలీస్ సిబ్బంది, స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని రామగుండం నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి.రామన్ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఆవరణలో శనివారం నిర్వహించిన యోగాభ్యాస శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన శైలికి యోగా ఉపకరిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా యోగా శిక్షకుడు గణేష్ నేతృత్వంలో వార్డ్ అధికారులు, మునిసిపల్ సిబ్బంది , మెప్మా సిబ్బంది యోగాసనాలు ఆచరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం, కుమార స్వామి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ టి పి సి మాజీ ఉద్యోగుల పెన్షన్ విషయమై బి ఎం ఎస్ ఎన్ బి సి సభ్యులు మల్లేశంకు వినతిపత్రం సమర్పించిన రేవా సభ్యులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి మాజీ ఉద్యోగులకు అధిక వేతనాలపై పెన్షన్ దరఖాస్తు తేదీ పొడిగించాలని మాజీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులుసెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్, ఉద్యోగుల పి ఎఫ్ సంస్థ ఏన్బిసి సభ్యులు సుంకరి మల్లేష్ కు వినతి పత్రం సమర్పించారు. శనివారం బి ఎం ఎస్ కార్యక్రమంల పాల్గొనడానికి వచ్చిన ఆయనకు ఎన్టీపీసీ రేవా సభ్యులు కలిసి అధిక వేతనాలపై పెన్షన్ దరఖాస్తు తేదీ పొడిగింపు కోసం అభ్యర్థన సమర్పించడం జరిగిందీ .సుప్రీంకోర్టు తీర్పు అమలులో భాగంగా, 1.09.2014 నాటికి రోల్స్‌లో ఉన్న ఉద్యోగులను 03.05.2023 వరకు ఆన్‌లైన్ ద్వారా ఈపీఎఫ్ఓ ??పోర్టల్‌లో ఉమ్మడి ఆప్షన్ ఫారమ్‌లను సమర్పించడానికి అనుమతించి ఇంకా ప్రాతినిధ్యాల ఆధారంగా దీనిని 11.07.2023 వరకు పొడిగించారు. దరఖాస్తు చేసుకున్న సభ్యులకు పి ఎఫ్ సంస్థ ??అధిక వేతనాలపై సవరించిన పెన్షన్ ఆర్డర్ లను అమలు చేయడం ప్రారంభించింది. ఇప్పుడు అర్హత ఉన్న చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు డిజిటల్ అక్షరాస్యత లేకపోవడం వల్ల ఆన్‌లైన్ ద్వారా ఈ పి ఓ ??పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోలేదు మరియు కంప్యూటర్లు అందుబాటులో లేని వర్క్‌మెన్ కేటగిరీలో చాలా మంది ఉన్నారువర్క్‌మెన్ కేటగిరీలో చాలా మంది ఉన్నారు. పి ఎఫ్ పోర్టల్‌లో ఉమ్మడి ఎంపిక ఫారమ్‌ను ఆన్‌లైన్‌లో సమర్పించడానికి ఉద్యోగుల కోసం సమయం పొడిగింపు కోసం వారిని కోరారు.. ఈ విషయములో వడ్డేపల్లి రామచందర్ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుల కు కూడా అధిక వేతనాలపై పెన్షన్ దరఖాస్తు తేదీ పొడిగింపు కోసం అభ్యర్థన సమర్పించడం జరిగిందీ . రిటైర్డ్ ఉద్యోగుల మెడికల్ ఇబ్బందులను కూడా మల్లేశం కి పరిష్కారం కొరకు ఆయనకు వివరించారు..ఈ సమావేశం లో రేవా అధ్యక్షులు అకుల రామ్‌కిషన్ ఉపాధ్యక్షులు మంగళంపల్లి రామనారాయణ,




దుర్గం నర్సయ్య, దూడ నల్ల పోచయ్య , డి .లాలయ్య, ఏడేల్లి వెనటేశ్వర్లు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి

### ఎన్నో ఒత్తిళ్లకు యోగాతో ఉపశమనం: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

నిజ జీవితంలో మనిషి ఎన్నో ఒత్తిళ్లకు గురవుతున్నారని, యోగాతో వాటి నుంచి ఉపశమనం పొందవచ్చు అని రామగుండం పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనర్ పోలీస్ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో శనివారం యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం సిపి ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బందితో మాట్లాడుతూ...అధికారులకు సిబ్బందికి అందరికి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. ఇక్కడున్న సిబ్బంది అందరూ చాలా ఫిట్నెస్ గా ఉన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఫిట్నెస్ ని కాపాడుకోవాలి. యోగా అనేది ఒక రోజుతో కాకుండా నిత్యం జీవితంలో ఒక భాగం కావాలని సూచించారు. మనం చేసే ప్రతి పని మన కంట్రోల్ లో ఉండాలి. ఆ సెల్ఫ్ కంట్రోల్ అనేది ఒక యోగ ద్వారా మాత్రమే వస్తుందన్నారు. మనకి మనపై కంట్రోల్ ఉన్నప్పుడు ఎలాంటి సమస్య ఎదురైనా అధిగమించవచ్చు అన్నారు. భారతదేశ తత్వశాస్త్రం ప్రకారం ఎదుటివారిని జయించే ముందు మనలోని సమస్యలను, బలహీనతలను, భయాలను ముందుగా గెలవాలి అన్నారు. నిత్యం యోగా సాధన ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతోపాటు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటామన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజేషన్ చెందిన యోగా శిక్షకులతో పోలీస్ కమిషనర్ తో సహా పోలీస్ సిబ్బంది అధికారులు యోగ సాధనాలు చేశారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏ సిపిఎం రమేష్ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పి సి ఆర్ ఇన్స్పెక్టర్ రవీందర్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ఆర్ ఐ లు దామోదర్,మల్లేశం, శ్రీనివాస్, వామన మూర్తి, సిసి హరీష్, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వాల్ ఆర్గనైజేషన్ వాలంటరీ ఓం ప్రకాష్, యోగా శిక్షకురాలు రాధిక మరియు ప్రవీణ్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీనగర్ మండలంలో ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం..!!

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా లక్ష్మీనగర్ మండలం దుర్గానగర్‌లోని ఆర్కే గార్డెన్స్ ప్రాంగణంలో యోగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరై యోగాసనాలు చేస్తూ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %–% "యోగ మన సంస్కృతిలో భాగం అన్నారు...
శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతో అవసరం అన్నారు.
ప్రతి ఒక్కరూ దీన్ని నిత్యం ఆచరించాలి" అని పేర్కొన్నారు.ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యోగ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పలువురు యోగ శిక్షకులు వివిధ ఆసనాలు, ప్రాణాయామాలు నేర్పించడం జరిగింది....మహిళలు, యువత, వృద్ధులు పెద్దఎత్తున పాల్గొని ఉత్సాహంగా యోగ సాధనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను కందుల సంధ్యారాణి అభినందించారు....
ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు సరోత్తం రెడ్డి, హారిక మరియు లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ నాయకులు ముసుకుల భాస్కర్ రెడ్డి,పిడుగు కృష్ణ,కోడూరి రమేష్,జక్కన బాలు,సిలారపు కళ్యాణ్,బుంగ మహేష్,దాసరి సుమలత,అంజలి,లలిత,ప్రశాంతి,మంజుల తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు

### ఇరువురికి కళారత్న పురస్కారం గీతాలతో అలరించిన కళాకారులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సమీపంలోని స్ఫూర్తి భవన్ లో శనివారం ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఇరువురికి కళారత్న పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కనకం రమణయ్య మాట్లాడుతూ ఫేట్ డి లా మ్యూజిక్ అని పిలువబడే ప్రపంచ సంగీత దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకుంటారన్నారు. 1982లో ఫ్రాన్స్‌లో ఫ్రెంచ్ సాంస్కృతిక మంత్రి జాక్ లాంగ్ మొదటిసారిగా ఈ వేడుకలను నిర్వహించారన్నారు. అప్పటినుండి 108 దేశాలలో ప్రపంచ సంగీత దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నారన్నారు. దాసరి రామస్వామి, బొత్త భూమయ్యకు గోదావరి కళారత్న పురస్కారాలు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్, పలు సంస్థల కళాకారులు రేణికుంట రాజమౌళి, మేజిక్ రాజా, కాసిపాక రాజమౌళి, సోగాల వెంకటి, ఎల్వీ రావు, పి.చంద్రపాల్, అట్ల జగ్గయ్య, టి.అంజిబాబు, కొత్వాల్ రాజయ్య, జూల మోహన్, బీరుక లక్ష్మణ్, ధన్ సింగ్ తదితరులు పాల్గొనగా..నాగుల శ్రీనివాస్, రాంబాబు, రాణి, పరమాత్మ, రామస్వామి, బీమాచారి, అంజలి, మాధవి, నూకల మొండి, ఎజ్జ రాజయ్య, రాజేశ్వరరావు గీతాలు ఆలపించారు.




# డి టైప్ క్వాటర్ అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: శనివారం జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఎన్ టి పి సి, పి టి ఎస్ డి టైప్ అంగన్వాడీ కేంద్రం లో ఉపాధ్యాయురాలు సుజాత యోగా దినోత్సవంని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల చేత యోగాసానాలు, ధ్యానం చేపించారు. విద్యార్థులకు ఈ దశనుండే యోగా చేయడం అలవాటు అయితే శరీరం, మనసు ఉల్లాసంగా ఉత్సాహం గా ఉంటుంది అని అలాగే యోగా ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చు అని,యోగసాధానతో పరిపూర్ణ ఆరోగ్యం ఉంటుంది అని అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సుజాత అన్నారు. మన దేశమే కాకుండ ప్రపంచం మొత్తం యోగావైపు చూస్తుంది అని పేర్కొన్నారు.

# కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం ప్రహరీని ప్రారంభోత్సవం

### ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ, మంజూరు పత్రాలు అందజేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే పాయం



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 21 (అక్షరం న్యూస్)**

మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరికం బలరాం నాయక్, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మండలంలో పర్యటించారు. తొలుతగా కస్తూర్బాగాంధీ విద్యాలయానికి 3 కోట్ల 35 లక్షలు, ప్రహరీకి నిర్మాణానికి 82 లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన పనులను, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక అధికారి సరోజినీ సమక్షంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. మండల కేంద్రానికి చెందిన బత్తిని శ్రీధర్ లబ్ధి దారుని ఇందిరమ్మ ఇంటికి భూమి పూజను చేశారు. అనంతరం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో 159 మంది లబ్ధిదారులకు మంజూరి చేసిన ధ్రుపత్రాలను అందజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ పోరికం బలరాం నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు అందజేస్తున్న 6 గ్యారెంటీల హామీ పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ప్రజాభీష్టం మేరకు అనిశెట్టిపల్లి నుండి ఆళ్లపల్లి మండల కేంద్రం వరకు 36 కిలోమీటర్ల మేర 110 కోట్ల రూపాయలతో నిధులను వెచ్చించి టెండర్లకు పిలుస్తామని హామీ ఇచ్చారు. రేగళ్ల మర్కోడు మామకన్ను రోడ్డు 38 కోట్ల రూపాయలతో అంచనా వేసి పనినిర్మాణాలు చేపడతామని, ఆళ్లపల్లి మండల కేంద్రం పెద్దవెంకటాపురం బీటీ రోడ్డుకు ఫారెస్ట్ అనుమతులు వచ్చేలా చర్యలు చేపడతామన్నారు. మండలంలో 100 మంది విద్యార్థిని విద్యార్థులు ఉంటే జూనియర్ కాలేజీ భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ సముదాయ కార్యాలయాలను నిర్మించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాయిగూడెం రోడ్డుకు వంతెనకు సంబంధిత గుత్తేదారులకు పిలువనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మారుమూల ఏజెన్సీ ప్రజలకు అభివృద్ధిని అందుబాటులోకి తెచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం దృఢనిశ్చయంతో ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు నేత్రాలతో మంచి సంకల్పంతో కంకణం కట్టుకున్నామని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పిఓ రాహుల్, సీఈవో నాగలక్ష్మి, డిఆర్డిఏ ఏఈ రవి, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ జెడ్పి వైస్ చైర్మన్, సిపిఐ నాయకులు బుల్లోజు అయోధ్య, ఆర్అండ్బి ఈఈ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ డేవిడ్, ఇరిగేషన్ ఏఈ తెల్లం వెంకటేశ్వర్లు, ఏడిఏ తాతారావు, ఏఐసీసీ నెంబర్, బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి బట్ట విజయ గాంధీ, డీఈఓ వెంకటేశ్వరచారి, ఎంఈఓ శాంతరావు, ఎంపీడీవో ధీరావత్ శ్రీను, ఎంపీఓ ప్రసాదరావు, ఎమ్మార్వో రాఘవరెడ్డి ఆర్ఐ రామయ్య, కార్యదర్శి వల్లాల శిరీష, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామనరసయ్య, కాంగ్రెస్ కో ప్రచార కమిటీ సభ్యులు వాసం శ్రీకాంత్, పడిగ సమ్మయ్య, నరెడ్ల వెంకన్న, ముత్తిలింగం సదానందచారి, మోకాళ్ళ శేఖర్, మహమ్మద్ అతాహర్, మండల యూత్ అధ్యక్షులు శ్రీనాథ్, తాళ్లపల్లి వెంకన్న, కోనేటి వీరభద్రచారి, మండలోజు ముత్యమాచారి, సురేందర్, భరత్, మోకాళ్ళశేఖర్, ఎస్సీసెల్ శ్రీనివాసరావు, సిరినోముల శ్రీనివాసరావు, మహిళా నాయకురాలు కెక్కేర్ల సునీత, షేక్ పర్వీన్, ఇనుముల ఇందు, అశోక్, సితారి కృష్ణ, పాయం సూరయ్య, నిట్ట దిలీప్, రాము, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు వార్డు సభ్యులు యువత తదితరులు పాల్గొన్నారు. మంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా డిఎస్పి చంద్రబాను, సీఐ సురేష్, స్థానిక ఎస్ఐ సోమేశ్వర్, పోలీస్ సిబ్బంది గట్టుబందోబస్తు నిర్వహించారు.





# రైతుల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

## ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-21(అక్షరం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్దే లక్ష్యం అని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి అన్నారు. రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ముస్తాబాద్ మండలము గూడెం గ్రామంలో రైతులతో కలిసి సంబరాల కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబి కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అని,. ఆనాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి, ఈనాటి రేవంత్ రెడ్డి వరకు రైతులకు బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని లక్ష్యంతోటే కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తాము అని మాట ఇచ్చి చేసి చూపించాము అన్నారు. రాష్ట్రంలోని దాదాపు రు, 30 లక్షల వరకు రైతుల యొక్క దాదాపు 25 వేల కోట్ల వరకు రుణాలు మాఫీ అయినవని తెలిపారు. రైతు భరోసా కింద పంట పెట్టుబడి సహాయం ఇంతక ముందు ప్రభుత్వం ఇచ్చినట్లు గా రాళ్ళ కు గుట్టలకు వెంచర్స్ కి రోడ్లకు కాకుండా పండించే ప్రతి రైతుకు లబ్ధి చేకూర్చాలి అనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో మళ్లీ సర్వే చేయించి కేవలం పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని సన్న వడ్లు పండిస్తే క్వింటాలకు రు 500 చొప్పున బోనస్ చెల్లించడం ఇలాంటి రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం, ఈ ఘనత దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారుబి సబ్సిడీలో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందించే పథకాన్ని ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెస్తే బిఆర్ఎస్ దాన్ని కేవలం వారి కార్యకర్తలకు లబ్ధి చేకూర్చేలా సబ్సిడీ ట్రాక్టర్లను ఇచ్చింది అని, కానీ ఇప్పుడు మళ్ళీ ఆ పథకాన్ని తీసుకురావాలనే ఆలోచన మొన్న జరిగిన





క్యాబినెట్ లో చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అటు సంక్షేమం ఇటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ తెలంగాణ రైసింగ్ నెంబర్ 1 విజన్ 2047 తో ముందుకు వెళుతుంటే ఇది ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు వారి స్థాయి నీ మరచి అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు అన్నారు మళ్ళీ ఇంకోసారి కాంగ్రెస్ పార్టీ పైన గాని మా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కానీ ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారుబిఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి ఎల్లాగౌడ్ ముస్తాబాద్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు గూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సడిమెల బాలయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజన్ రావు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొప్ప శంకర్, ఎన్ ఎస్ యూ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిడిదొడ్డి భాను కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు ఎద్దండి మహేందర్ సీనియర్ నాయకులు ఓదేల శ్రీను బోప్ప వెంకట రమణ బొప్ప విష్ణు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామస్థాయి నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

## -లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్:**



లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ , రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ జెడ్పిటిసి, క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణారెడ్డి, ప్రకృతి వైద్య నిపుణురాలు, క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి తెలిపారు..23 జూన్ 2025 సోమవారం రోజున ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ హెచ్ పి పెట్రోల్ బంక్ ఎదురుగా యాదవ్ సంఘ భవనం నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ వైద్య శిబిరంలో కంటి చూపులో లోపాలున్న వారికి డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతే బిందు (కంటిలో శుక్లాలు) ఉన్నవారిని గుర్తించి ఆపరేషన్ అవసరమైన వారిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ కరీంనగర్ తీసుకువెళ్లి రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయించబడును.అలాగే ఆసుపత్రి నందు భోజనం, వసతి, కంటి అద్దాలు, మందులు ఉచితంగా ఇవ్వబడును. బయట కార్పొరేట్ ఆసుపత్రిలో ఇట్టి ఆపరేషన్ కి 15 నుండి 20వేల రూపాయలు ఖర్చు అవుతుంది కానీ పేదవారికి సహాయం చేయాలని సంకల్పంతో లయన్స్ క్లబ్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో కేవలం 220 రూపాయలకే ఇట్టి ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. కావున రామగిరి మండల ప్రాంత ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతూ కంటి ఆపరేషన్ కి వచ్చి వారు తమ వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డ్ ,మొబైల్ ఫోన్, బ్లాంకెట్ వెంట తీసుకొని రాగలరు మరియు రక్త పరీక్షల నిమిత్తము 220 రూపాయలు తెచ్చుకోగలరని కోరారు. మరిన్ని వివరాలకు గంట వెంకటరమణ రెడ్డి 9849655990, డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ 9014255745 లను సంప్రదించాలని తెలిపారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరి జీవితంలో యోగ అవసరం

## - ఇన్చార్జి మేనేజర్ అనంతుల శ్రీనివాస్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్:**

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు జీవితంలో యోగ అవసరం ఏర్పడిందని అడ్డాల ప్రాజెక్టు ఏరియా వృత్తి శిక్షణ కేంద్ర ఇంచార్జ్ మేనేజర్ అనంతల శ్రీనివాస్ అన్నారు. శనివారం అంతర్జాతీయ 11వ యోగా వార్షికోత్సవం పురస్కరించుకొని అడ్ర్యాల ప్రాజెక్టు ఏరియా వృత్తి శిక్షణా కేంద్రం లో అందరితో యోగాసనాలు చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో శారీరక మానసిక పటిష్టత ఏర్పడి ఆరోగ్యంగా ఉండడానికి ఆస్కారం ఉంటుంది ఇప్పుడున్న ఉరుకుల పరుగుల జీవితంలో చాలామంది యువత మానసిక పటిష్టత లేకుండా దైనందిన జీవితం గడుపుతున్నారు కావున ఈ యోగా భారత దేశ ప్రాచీన సాంప్రదాయం దీనిని ప్రపంచానికి ఒక వరంగా అందించినటువంటి భారతదేశం మరియు అటువంటి మనదేశంలో ప్రతి ఒక్కరము యోగా ఆచరిస్తూ రాబోయే తరానికి మన సాంప్రదాయాలు అన్నిటిని అందజేస్తే వారు ఉన్నతంగా మరియు ఆరోగ్యంగా ఎదగడానికి దోహదం చేసిన వారమవుతాము. ఈ యోగా కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి సాంబయ్య, మార్త వీరన్న, యోగా శిక్షకులు కొంకటి రాజన్న, విటిసి సిబ్బంది దివ్య,రేఖ,సుమలత మరియు శిక్షణార్థులైన సింగరేణి కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు ఈ యోగా కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు..

# నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన తాడవేనా శ్రీనివాస్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమం లో పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్,నాగేపెల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య నాగేపెల్లి మాజీ సర్పంచ్ ఎరుకల బాపురావు, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం యూత్ నాయకులు సిద్ధం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే ఉచిత ఇసుక..చార్జీల పేరిట... దండుకుంటున్న దళారులు

## - బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-21(అక్షరం న్యూస్)**



ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే నిరుపేదలకు ఇసుక భారం కాకాడదానే సదుద్దేశంతో ఉచిత ఇసుక కు పర్మిషన్ ఇచ్చిన ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల యజమానులు మండలం లోని పలు గ్రామాలకు
అధిక చార్జీలతో ఇసుక రవాణా చేసేందుకు ఒక ట్రిప్పుకు రు, 4500 నుంచి రు, 5000 వరకు చార్జీలు వసూలు చేస్తున్నారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బాధ నరేష్,అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మీ ఇష్టం ఉంటే తీసుకోవచ్చు లేకపోతే లేదని ఇసుక ట్రాక్టర్ల యజమానులు అంటున్నారని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు ఇసుక ఉచితమైన ఇసుక రవాణా చార్జీల భారంగా మారడం లబ్ధిదారులు ఆందోళన గురవుతున్నారని సంబంధిత అధికారులు స్పందించి ఇసుక రవాణా చార్జింగ్ తగ్గించాలని లేనిపక్షంలో లబ్ధిదారులతో ఆందోళన కార్యక్రమం చేపడతామని బిజెపి బాద నరేష్ డిమాండ్ చేశారు

# యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించాలి

## ఆర్జి-3 జి.యం. నరేంద్ర సుధాకర్ రావు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్:**

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.శనివారం ఓసిపి-2 ఉపరితల గనిలోని ఎస్ అండ్ డి విభాగం నందు బి.ఇ.ఎం.ఎల్ కంపెనీ కి చెందిన సుమారు 4 కోట్ల 91 లక్షల విలువ గల 6.5 క్యూబిక్ మీటర్ల సామర్థ్యం గల నూతన షావెల్ యంత్రాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వాయి మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ, భద్రతతో కూడిన ఉత్పత్తి సాధించుకోవాలని, యంత్రములో అమర్చిన రక్షణ పరికరాలు అవసరమైనప్పుడు తప్పకుండా వినియోగించి ప్రమాదాలు నివారించాలని కోరారు. యంత్ర మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు, భద్రతా నియమాలు పాటించడంలో అలసత్వం వహించవద్దని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసిపి-2 ముందు ఉంటుందని, మున్ముందు ఇదే ఒరవడిని కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, యు.కుమార స్వామి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకటరమణ, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియం యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ చంద్ర శేఖర్, మేనేజర్ కె.వి. రామారావు, అధికారులు చంద్ర శేఖర్, శ్రీనివాస్, పిట్ కార్యదర్శి రామిండ్ల మనోహర్, బిఇఎంఎల్ అధికారి శర్మ, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# శరీరాన్ని, మనస్సును ఏకం చేసేదే యోగా

## - ఆర్జి-3 జి ఎం

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్ :**




శరీరాన్ని, మనస్సును ఏకం చేసేదే యోగా అని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో జి.యం. కార్యాలయం నందు నిర్వహించిన యోగాభ్యాస కార్యక్రమాన్ని రామగుండం-3, ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జి.ఎం. కార్యాలయంలోని వివిధ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులతో యోగా శిక్షకులు బొంకూరి మోహన్, సూదుల మల్లేశ్వరి యోగాభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే కాకుండా, ఒత్తిడిని నివారిస్తుందని అన్నారు. ప్రపంచ మానవాళి ఆరోగ్యం కోసం భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి కృషితో ఐక్యరాజ్య సమితిలో ఆమోదింపబడి నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం యోగా దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. ప్రపంచ దేశాలు యోగా విశిష్టతను గురించి అవగాహన కల్పిస్తూ, యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. ఉద్యోగులందరూ యోగా చేస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, బెల్లం శ్రీనివాస్, అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్.వెంకటరమణ, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, వివిధ విభాగాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పొరుగు సేవల సిబ్బంది పాల్గొన్నారు.

# పరామర్శించిన కొండూరు

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-21(అక్షరం న్యూస్)**

మాజీ తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ (టెస్కాబ్) చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ముస్తాబాద్ మండలం చిప్పల పల్లి గ్రామ ము లో పలు కుటుంబాలను శనివారం పరమర్శించారు గ్రామంలో లోని జూకంటి హనుమంతరావు రామచంద్రరావు గౌతం రావు తండ్రి వెంగళరావు సంవత్సరికం కు హాజరు అయి నివాళులు అర్పించారు అదే గ్రామంలోని టి ఆర్ ఎస్ నేత మాచేటి లచ్చయ్య తల్లి చంద్రకళ 20 రోజుల క్రితం మృతి చెందడం తో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరితో గ్రామ మాజీ సర్పంచ్ తాడేపు జ్యోతి ఎల్లం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొమ్మటి రాజమల్లు జూకంటి వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన ప్రజలకు పరిహారం అందిస్తాం

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్

సింగరేణి గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూములు కోల్పోతున్న అర్హులైన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లింపు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రామగిరి మండలం సుందిళ్ల గ్రామ పంచాయతీ భవనం వద్ద నిర్వహించిన సింగరేణి మైనింగ్ లీజు భూముల ఎక్స్ గ్రేషియా చెల్లింపు పై నిర్వహించిన గ్రామ సభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగిరి మండలం సుందిళ్ళ గ్రామంలో సింగరేణి ఆర్జి 1 మైనింగ్ లీజు క్రింద 269 ఎకరాలలో సర్వే చేయడం జరిగిందని, ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ భూములు సింగరేణి లీజు భూముల ఉన్నాయని, ఒక్కో సర్వే నెంబర్ లో ఉన్న భూమి పై 4, 5 రైతులు యాజమాన్య హక్కు క్లెయిమ్ చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి పట్టాలు అధికారికంగా లేనప్పటికీ కబ్జాలో ఉన్న ప్రజలు నష్టపోతారని ఉద్దేశంతో మానవతా దృక్పథంతో ఎకరానికి 6 లక్షల 50 వేల రూపాయల పరిహారం అందించేందుకు సింగరేణి సంస్థను ఒప్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పరిహారం అర్హులైన వారికి మాత్రమే చేరే విధంగా జాబితా రూపొందించేందుకు గ్రామ సభ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. గ్రామ సభలో ప్రజల సమక్షంలో అర్హులైన వారికి మాత్రమే సింగరేణి మైనింగ్ లీజ్ పరిహారం చెల్లించడం జరుగుతుందని, జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాల సమస్యలు ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఎవరి కబ్జాలో భూమి ఉందో పరిశీలించి ప్రజల నుంచి వివరాలు సేకరించి ఎక్స్ గ్రేషియా చెల్లింపు జరుగుతుందని అన్నారు. రెవెన్యూ, సింగరేణి అధికారులు సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో వచ్చిన సమాచారం ప్రకారం భూ హక్కులను గ్రామ సభలో చదివి వినిపించామని, దీని పై ఉన్న అభ్యంతరాలను తెలియజేయాలని అన్నారు. ప్రతి సర్వే నెంబర్ పరిధిలో ఎంత భూమి ఉంది, ఎవరి ఆధీనంలో ఉందో పరిశీలించి పరిహారం అందిస్తామని, వివాదరహిత భూములకు వారం రోజులలో పరిహారం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఆర్ జి-1 జి ఎం లలిత్ కుమార్, తహసిల్దార్ పి సుమన్, సీనియర్ అసిస్టెంట్ సంపత్, సర్వేయర్ రాధిక సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు పూర్వ విద్యార్థులు సౌండ్ సిస్టం వితరణ



ఓదెల/ పెద్దపల్లి జూన్21 (అక్షరం న్యూస్)

ఇదే పాఠశాలలో చదివి ఎంత ఉన్నత పదవిలో ఉన్న చదువుకున్న పాఠశాలను మరువలేక పాఠశాలకు సౌండ్ సిస్టం వితరణ చేసిన పూర్వ విద్యార్థులు స్థానిక వివరాలకు వెళ్తే

ఓదెల మండల కేంద్రంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్లో 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలో చదివిన నాటి జ్ఞాపకాలు మర్చిపోలేక ఉన్నంత స్థానంలో ఎదిగిన విద్యార్థులు హైస్కూల్ కు ఎల్లప్పుడు గుర్తుండిపోయే సౌండ్ సిస్టం గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు అందరూ కలిసి పాఠశాలకు అందజేశారు ఈ సందర్భంగా చదివిన పాఠశాలను గుర్తుంచుకొని ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నందుకు పూర్వ విద్యార్థులను ఎంఈఓ రమేష్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మెరుగు భీష్మ చారి నేత, రంగయ్య, అరుకాల తిరుపతి, నూ తి శంకర్ ,నాగపురి రాజు, రమేష్, సూత్రాల సునీత, మిట్టపల్లి శంకర్, బీరం మోహన్, శ్రీరాముల శ్రీనివాస్, సుమలత, ఆర్ శ్రీనివాస్, కే రవీందర్, రమేష్, రామకృష్ణ, రమ్య, రూప, కవిత, రామరాజు, తదితరులు పాల్గొన్నారు

## మంది పేద బాలబాలికలకు సైకిల్స్ పంపిణీ చేసిన ఎన్టిపిసి ఎస్సి, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎంపీటీసీ ఎస్సి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం టౌన్షిప్ లోని అంబేద్కర్ వికాస్ కేంద్రంలో 20 మంది పేద విద్యార్థినీ విద్యార్థులకు సైకిల్లు బహూకరించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందర్ కుమార్ సమంత దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు రాఖీ సమంతా ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాలల విద్యార్థి విద్యార్థులకు సైకిల్ అందజేశారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న అతిపెద్ద విద్యార్థులు విద్యార్థులను ఎంపిక చేసి ఈ సైకిల్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్లు సింగరాయి పాఠక్ త్రిపాఠి ఏజీఎం హెచ్ఆర్ విజయ్కుమార్ సిగ్దర్ యూనియన్ సెక్రటరీ రాజేశ్వర్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నవనీత్ రాథోడ్ ప్రధాన కార్యదర్శి మహేందర్ కోశాధికారి బాధే అంజయ్య అసోసియేషన్ నేతలు బి కనకయ్య వెంకటస్వామి రాజనర్సయ్య పోగుల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## యోగా చేస్తే శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చు ....డిసిపి కరుణాకర్



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -21 అక్షరం న్యూస్

యోగా చేస్తే శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చనీ డిసిపి కరుణాకర్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్.కే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి జ్యోతి ప్రజలను చేసి యోగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లిడిసిపి కరుణాకర్ మాట్లాడుతూ,లి ప్రజలందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపి, యోగ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలనీ, యోగా ద్వార రోగాల బారిన పడకుండా కాపాడు కోవచ్చనీ, పిల్లల నుండి పెద్దల వరకు యోగా చేయ్యవచ్చనీ, యోగ చేస్తే శారీరక, మానసిక సమస్యల నుండి కాపాడుకోవచ్చనీ అన్నారు. అసంక్రమిత వ్యాధులు సోకకుండా మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రతి ఒక్కరూ లైఫ్ స్టైల్ మాడిఫికేషన్ చేసుకోవడానికి యోగా చాలా అవసరం అన్నారు. అనంతరం యోగ సేవలు అందించిన ఉద్యోగులకు జ్ఞాపికలు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు రాజగోపాల్, రామచంద్ర మిషన్ ప్రతినిధి అంజనా దేవి, పతంజలి యోగ నుండి మమత , జిల్లా ఆయుష్ ఇంచార్జి డాక్టర్ అరుణ, వైద్య అధికారులు, రెడ్ క్రాస్ సభ్యులు రామచంద్ర మిషన్ యోగ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా అన్ని వర్గాల ప్రజలకు నిరంతరాయంగా అందించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -విద్యుత్ శాఖ పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి జూన్-21 అక్షరం న్యూస్

జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యుత్ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వర్షాకాలంలో విద్యుత్ సరఫరా అంతరాయం కల్గకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 7 సబ్ డివిజన్ పరిధిలో అవసరమైన మేర విద్యుత్ పోల్స్ అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. లైన్ మేన్ అప్రమత్తంగా ఉంటూ ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా లూజ్ వైర్లను టైట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ఒక మండలాన్ని ఎంపిక చేసుకొని, అందులో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇండ్ల పై నుంచి వెళ్ళే హై టెన్షన్ వైర్ల తరలింపు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్.ఈ ఎన్.పి.డి.సి.ఎల్ మాధవ రావు, డీఈ లు,సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండల కేంద్రంలోఘనంగా యోగా దినోత్సవం



జనగామ జిల్లా/రఘునాథపల్లి( అక్షరం న్యూస్ )జూన్ 21:

మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బిజేపీ నాయకులు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది యోగా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్ మాట్లాడుతూ యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘ నత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందని, యోగాతో శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరు యోగాను ఆచరించి నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, కావటి ముత్యాలు, కల్పగూరి ప్రభాకర్, వల్లాల ఉపేందర్, పదకంటి రవిందర్, తుమ్మలపల్లి సోమేశ్వర్, విజయ్ భాస్కర్ రెడ్డి, సదానందం, ఉడుత రంజిత్, సుధాకర్, నరేందర్, రంజిత్ కుమార్ పిహెచ్ సి వైద్య సిబ్బంది. కమలహాసన్, రామకిషన్, విష్ణువర్ధన్ రెడ్డి, పాండరి తదితరులు పాల్గొన్నారు.

## కన్నాయిపల్లి అంగన్ వాడిలో చిన్నారులకు అక్షరాభ్యాసం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూన్ 21

: మండలంలోని కన్నాయిపల్లి అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా చేరిన చిన్నారులకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు శనివారం అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అమలు చేస్తున్న చిన్నారులకు ఉచిత ప్రైమరీ విద్య పథకంను సద్వినియోగం చేస కోవాలని, అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు పలుకలు, బలుపాలు, నోట్ పుస్తకాలతో ప్రతి రోజు పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని అందిస్తారని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్, కోళ్ల రవి. లోనే శ్రావణ్ కుమార్, మాజీ సర్పంచ్ గంధమల్ల నర్సింగరావు లక్ష్మయ్య, బాషపాక కుమార్, అనిల్, పొన్నం కుమార్. నల్లూరి ఉపేందర్, అంగన్వాడీ టీచర్ ఉమారాణి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

/జూన్ 21 /అక్షరం న్యూస్ :

ప్రాచీన కాలం నాటి యోగాసనం భారతీయుల అమూల్య సంపదని, దీనిలోని విశేషమైన ఆరోగ్య రహస్యాలు తెలిసిన ప్రపంచ దేశాలన్నీ దీనిని ఆచరించి లబ్ధిపొందుతున్నాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు ఉదయం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంలో యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో ఐటీడీఏ యూనిట్ అధికారులు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల బాల బాలికలు మరియు ఇతర సిబ్బందితో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మనం చేసే దయానందన కార్యక్రమాలలో నిత్య కృత్యంగా యోగాసనం చేయడం వలన మానసిక ఒత్తిడి తగ్గి మెదడుకు శక్తిని ఇస్తుందని, జీవన క్రియలను మెరుగుపరిచి రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులను దూరం చేస్తుందని, జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని, శ్వాసక్రియను మెరుగుపరిచి శరీరం అంతటికి చక్కటి ప్రాణవాయువుతో కూడిన మెరుగైన రక్తప్రసరణకు తోడ్పడుతుందని, ఇంకా ఎన్నో ప్రయోజనాలు ఉన్నవి కాబట్టి ప్రతి ఒక్కరూ భారతీయ సాంప్రదాయ యోగాని ఆచరించి దాని ఫలితాలు అనుభవించి సుఖవంతమైన, ప్రశాంతమైన ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేసే హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు ప్రతిరోజు క్రమం తప్పకుండా విద్యార్థిని విద్యార్థులకు యోగాసనంలో ముఖ్యమైన ఆసనాలు చేయించి వారి మేధాశక్తిని పెంపొందించుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లంవెంకటరావు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా సాధన చేస్తే మానసికంగా ఆరోగ్యంగా ఎంతో ఉత్తేజంగా ఉంటామని, యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని ఎంతో ఆరోగ్య ఆధ్యాత్మిక ప్రయోజనాలను చేకూరుస్తుందని, శ్వాస వ్యాయామాలతో కూడుకొని మనుషులకు ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళనను తగ్గించి నిరాశ నిస్పృహల నుండి బయటకు తీసుకు వస్తుందని అన్నారు.

అనంతరం యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ మాట్లాడుతూ ఆరోగ్యంగా లేని మనిషి జీవితంలో ఏదీ సాధించలేడని, శాంతంగా ఉన్న వారే జీవితంలో ఏమైనా సాధించగలరని, యోగా అనేది మన మనసుకు మన ఆత్మని శరీరాన్ని ఏకం చేసే ఒక మహోన్నత సాధనం అని, పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగ సాధన చేస్తే మీ యొక్క మేధాశక్తి నైపుణ్యాలు పెరిగి ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకుంటారని అన్నారు. అనంతరం యోగా గురువుగుమలాపురం సత్యనారాయణ అందరి చేత వివిధ



భంగిమలలో యోగాసనాలు చేయించారు. అనంతరం ఐటీడీఏ పీవో బి రాహుల్ సిబ్బంది సమక్షంలో భద్రాచలం శాసనసభ్యులు తేల్లం వెంకటరావును, యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఒ సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కరన్, ఏ టి డి ఓ అశోక్ కుమార్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది ఆశ్రమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గున్నారు

# దేశం మొత్తం వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ఏకతాటిపై ముందుకు సాగుతోంది

**బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్.**

**హుస్నాబాద్/సిద్దిపేట జూన్ 21(అక్షరం న్యూస్)**

హుస్నాబాద్ పట్టణంలోని( గోదాం గడ్డ )సుభాష్ నగర్లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 సంవత్సరాల సుపరిపాలన పూర్తి అయిన సందర్భంగా బీజేపీ వికసిత్ భారత్ సంకల్ప సభ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించి, వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ హాజరై, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ గత 11 సంవత్సరాలలో సేవ, సుపరిపాలన మరియు పేదల సంక్షేమ మార్గంలో ప్రధాని నరేంద్ర మోదీ అద్భుత నాయకత్వంతో భారత్ ప్రతి సవాల్ను ధైర్యంగా ఎదుర్కొంది. మన సైనికుల సాహసంతో సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయన్నారు. ప్రపంచంలో అనిశ్చిత పరిస్థితుల్లో ఉన్నప్పటికీ భారత్ అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఆర్థిక శక్తిగా ఎదుగోతుందని తెలిపారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్ మరియు సబ్ కా ప్రయాస్, సబ్ కా విశ్వాస్ అనే మంత్రంతో ప్రతి పౌరుడిని అభివృద్ధి బాటలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. దేశం మొత్తం వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ఏకతాటిపై ముందుకు సాగుతోంది. అంత్యోదయతత్వంతో ప్రభుత్వం మోదీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 81 కోట్ల మందికి ఉచిత బియ్యం, స్వచ్ఛ భారత్ ద్వారా 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించడం ద్వారా ఆరోగ్యం, గౌరవం పెరిగిందని, ముద్ర యోజన, పీఎం స్వనిధి ద్వారా అట్టడుగు వర్గాల వారికి పెద్దయెత్తున ఆర్థిక సహాయం మోదీ ప్రభుత్వం అందజేసిందని తెలిపారు. అనంతరం



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత రక్షణ ఎగుమతులు 34 రెట్లు పెరిగి 23,622 కోట్లకు చేరాయని, ప్రచండ హెలికాప్టర్, ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, బ్రహ్మోస్ వంటి స్వదేశీ అభివృద్ధి చేసిన



ఆయుధాలను సైనికులు విజయవంతంగా వినియోగించారన్నారు. ఇటీవల ఆపరేషన్ సింధూర్ తో భారత సైనిక దళాలు పాక్ ఆక్రమిత కాశ్మీర్ మరియు పాకిస్తాన్ ప్రాంతంలో 9 ఉగ్రవాద శిబిరాలు, 11 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేసి, దేశ సైనికులు ధీరత్వాన్ని చూపారని, భారతీయలతో యుద్ధం చేయలేకా పాకిస్థాన్ తోక ముడిచిదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, బీజేపీ సీనియర్ నాయకులు బొనగిరి రవి, వెల్దండి సంతోష్,కాదాసు నర్సయ్య, దీపికా, బోడిగే వెంకటేష్, ఆశాదపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, కార్యదర్శి వేల్పుల నాగార్జున్, కోశాధికారి అకోజు అరుణ్ కుమార్, అధికార ప్రతినిధి నారోజు నరేష్, అక్కన్నపేట మండల కార్యదర్శి రాకేష్ రెడ్డి, బానోతు అనిల్ నాయక్,బీజేవైయం పట్టణ అధ్యక్షుడు పోలోజు రాజేందర్ చారీ, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు రైనా నాయక్, బీజేవైయం ఉపాధ్యక్షులు బొప్పిశెట్టి సాయికుమార్, కాంసాని లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు పోగుల శేఖర్, బుర్ర రాజు, మల్లం ప్రశాంత్, ఎర్రబెల్లి ప్రశాంత్, జేరుపోతుల ఎల్లయ్య, నాయకులు దొంతరబోయిన సంతోష్, దాసరి లక్ష్మీ నారాయణ, వొద్దుల అశోక్, బీసా శ్రీకాంత్, నంగునూరి బాలయ్య, నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

## - ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు బోనాల మోహన్



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 21 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం బోనాల మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధునిక జీవన శైలితో ప్రస్తుతం ప్రజలు అనేక మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. యోగ, ధ్యానం సాధన చేయడం ద్వారా వీటిని దూరం చేయొచ్చన్నారు. ప్రతిరోజు ఒక గంట సాధన చేయడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకులు మురళి, ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా దినోత్సవం





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జూన్-21(అక్షరం న్యూస్)**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర నందు మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి ఆధ్వర్యంలో యోగ వేడుకలు ఘనంగా నిర్వాహించారు, ఈ కార్యక్రమానికి అతిథిగా ముస్తాబాద్ ఏ స్ ఐ గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు యోగా యొక్క విశిష్టతను, దైనందిన జీవితంలో దాని ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. మానసిక, శారీరక ఆరోగ్యంపై యోగా చూపే సానుకూల ప్రభావాన్ని వారు నొక్కిచెప్పారు. అనంతరం వారు కూడా యోగాసనాలు వేసి అందరిలో స్ఫూర్తి నింపారు. యోగ అనేది శారీరక ఆరోగ్యానికి, మానసిక ప్రశాంతతకు ఎంతో గానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు ఒత్తిడి తట్టుకోవడానికి, మానసిక ధైర్యానికి ఉపయోగపడుతుందని సైంటిఫిక్ గా నిరూపింబడిందని అన్నారు. నిజ జీవితంలో మనిషి ఎన్నో ఒత్తిళ్లకు గురవుతున్నారని, యోగాతో వాటి నుంచి ఉపశమనం పొందవచ్చున్నారు. ఈ సందర్భంగా హాజరైన ప్రముఖులు యోగా యొక్క విశిష్టతను, దైనందిన జీవితంలో దాని ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. మానసిక, శారీరక ఆరోగ్యంపై యోగా చూపే సానుకూల ప్రభావాన్ని వారు నొక్కిచెప్పారు. అనంతరం వారు కూడా యోగాసనాలు వేసి అందరిలో స్ఫూర్తి నింపారు. దీనితో పాటు మండలం లోని, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల లో యోగ డే నిర్వహించారు. ఈ కార్యక్రమలలో యోగా ట్రైనర్ ధర్మపురి గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు గజ్జెల రాజు సురేందర్ రావు , క్రాంతి, సంతోష్ రెడ్డి, మనోహర్ కొమ్ము బాలయ్య హనుమంతు గౌడ్ ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు యువత, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# రామగుండం నగరపాలక సంస్థ ఆవరణలో స్వశక్తి మహిళ ఉత్పత్తి ప్రదర్శన





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**


వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శనివారం మెప్మా ఆధ్వర్యంలో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట స్వశక్తి మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన , వీధి వ్యాపారులచే స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.వి.రామన్ స్టాళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వశక్తి మహిళలు జనపనారతో తయారు చేసిన వస్తువులు, వృధా వస్త్రాలతో మ్యాట్లు తదితర ఉత్పత్తులను ప్రదర్శించారు. వీధి వ్యాపారులు చిరు ధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించారు. ఈ సందర్భంగా 25 స్వశక్తి మహిళా సంఘాలకు రెండు కోట్ల అరవై లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు నాయక్, జమీల్, ఆర్ ఓ ఆంజనేయులు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ ఐ శంకర్ రావు, సీనియర్ అకౌంటెంట్ రవి తేజ , మెప్మా టి ఎం సి రజనీ, సి ఓ లు ఊర్మిళ, శ్వేత, ప్రియదర్శిని, ఆర్ పి లు, ఓ బి లు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గౌడ్ కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్: రామగిరి మండలం సెంటనరీకాలనీ లో బైరంగుల రాహుల్ గౌడ్ అనారోగ్యంతో మృతిచెందగా శనివారం వారి పార్థీవ దేహాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, సెంటినరీ కాలనీ టౌన్ ప్రెసిడెంట్ కాపారాబోయినా భాస్కర్, మాజీ ఎంపీటీసీ ధర్మల సంపత్, సత్య గౌడ్, ఆసం తిరుపతి, సీనియర్ జర్నలిస్ట్ బుర్ర తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు..

# ముగిసిన రెవెన్యూ సదస్సులు బి మండల వ్యాప్తంగా 472 దరఖాస్తులు



## - భూ భారతి తో రైతుల సమస్యలు పరిష్కారం


## - తహశీల్దార్ బాల కిషన్

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూన్ 21(అక్షరం న్యూస్)**

గంగారం మండల పరిధిలోని గ్రామాల్లో రైతుల భూ సమస్యలపై ఈనెల మూడవ తేదీ నుండి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు బుధవారం తో ముగిసాయి ఈ సందర్భంగా తహశీల్దార్ బి బాలకిషన్ మాట్లాడుతూ గంగారం మండల వ్యాప్తంగా 12 గ్రామ పంచాయతీ ల లో మొత్తం 472 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించామన్నారు నిజంగా సమస్యలు ఉన్న రైతుల భూముల పై భూ భారతి తో పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తహశీల్దార్ పేర్కొన్నారు

# సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆర్ఎస్టీపీఎస్ రాముని గుండాల వద్ద అంతర్జాతీయ యోగా దినోత్సవం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఆర్ఎస్టీపీఎస్లోని సీఐఎస్ఎఫ్ యూనిట్లో శనివారం ఉదయం 6:30 గంటలకు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రామునిగుండలు వద్ద ఉన్న ప్రకృతి సౌందర్యం నడుమ నిర్వహించారు. ఈ యోగా శిబిరంలో సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్ మరియు ఇతర సీఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ, రోజువారీ జీవితంలో యోగా యొక్క ప్రాధాన్యతను వివరించారు. యోగా సాధన వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నిర్వహణలో మెరుగుదల కలుగుతుందని, ఇవన్నీ భద్రతా సిబ్బందికి అత్యవసరమైన అంశాలేనని ఆయన పేర్కొన్నారు. యోగా మన దైనందిన జీవితంలో భాగంగా ఉంటే, సర్వాంగ అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. సభాముఖంగా పాల్గొన్న అధికారులూ, సిబ్బందీ యోగా అభ్యాసం ద్వారా ఆరోగ్యపరంగా మంచి ప్రయోజనాలు పొందవచ్చని అభిప్రాయపడ్డారు. సమూహ యోగా సెషన్ తర్వాత అందరూ ఉత్సాహంగా స్పందించారు. ఈ కార్యక్రమం సీఐఎస్ఎఫ్ యూనిట్లో ఆరోగ్యవంతమైన జీవనశైలిపై అవగాహన పెంచే దిశగా ఒక మంచి అడుగుగా నిలిచింది.

# తెలంగాణ ఉద్యమానికి ఊపిరే జయశంకర్ సార్...

## - సాధించుకున్నతెలంగాణను అభివృద్ధి చేసుకున్నం

## - జయశంకర్ సార్ ఆశయాలతో ముందుకు వెళ్తాం

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్టమధూకర్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 21 అక్షరం న్యూస్:**


తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుదిశ్వాస వరకు పోరాటం చేసిన ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా మంథని పట్టణంలోని జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ సార్ సారధ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. పోరాటయోధుడే నాయకుడైతే పరిపాలన ఎలా ఉంటదో పదేళ్ళు చూపించారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలోకీలక పాత్ర పోషించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలు, లక్ష్యాలతో పరిపాలన అందించారని అన్నారు. జయశంకర్ సార్ ఉద్యమాలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఉద్యమకారుడిపై ఉందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్తామని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# వైభవంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి పర్మనెంట్ టౌన్షిప్ లో గల హరిహర దేవాలయ ప్రాంగణం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ వేద పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాత్రి ఆలయ వేద పండితులు రాంపల్లి వామన శర్మ, శ్రీహరి శర్మ శ్రీకాంత్ శర్మ లతోపాటు పలువురు వేద పండితులు శివ పార్వతి విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ జరిపి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా శనివారం ఉదయం అభిషేకం అర్చన రుద్రాభిషేకం మహా మంత్రపుష్పం ఘనంగా జరిపారు సాయంత్రం వేద పండితుల సదస్సు డొలోత్సవం హారతి మంత్ర పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా హరిహర దేవాలయ కమిటీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు హరిహర దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో లలిత సహస్ర నామ కమిటీ సహకారంతోమూడు రోజులుశ్రీ హరిశర్మ అజయ్ శర్మ వామన శర్మ భక్తుల సహకారంతో నిర్వహించారు.






**నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ), బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ (బీఎస్ఈ)లో ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు రోజులు మారబోతున్నాయి. ప్రస్తుతం ఎన్ఎస్ఈలో ఈ కాంట్రాక్టుల ముగింపు రోజు...**

## ఎన్ఎస్ఈలో మంగళవారం బీఎస్ఈలో గురువారం

### ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు రోజుల్లో మార్పులు

### ఆమోదం తెలిపిన సెబీ.. సెప్టెంబరు 1 నుంచి అమలు

న్యూఢిల్లీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎస్ఈ), బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీ (బీఎస్ఈ)లో ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు రోజులు మారబోతున్నాయి. ప్రస్తుతం ఎన్ఎస్ఈలో ఈ కాంట్రాక్టుల ముగింపు రోజు గురువారం కాగా, మంగళవారానికి మార్చేందుకు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ ఆమోదం తెలిపింది. అలాగే, బీఎస్ఈలో ప్రస్తుతం ఈ కాంట్రాక్టుల ముగింపు రోజు మంగళవారం కాగా, గురువారానికి మారనుంది. 2025 సెప్టెంబరు 1న లేదా ఆ తర్వాత ముగియనున్న కొత్త ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టులన్నింటికీ ఈ మార్పు వర్తించనుంది. ఆగస్టు 31న లేదా అంతకంటే ముందు ముగియనున్న కాంట్రాక్టులకు మాత్రం ప్రస్తుత ముగింపు షెడ్యూలే వర్తిస్తుందని స్టాక్ ఎక్స్ఛేంజీలు స్పష్టం చేశాయి. వచ్చే నెల 1 నుంచి ఇండెక్స్ ఫ్యూచర్స్‌పై కొత్త వీక్లీ కాంట్రాక్టులను ప్రవేశపెట్టబోవడం లేదని బీఎసఈ వెల్లడించింది. అలాగే, ఇప్పటికే ప్రవేశపెట్టిన కాంట్రాక్టుల్లో లాంగ్ డేటెడ్ ఇండెక్స్ ఆప్షన్‌తో కూడిన వాటికి కూడా ప్రస్తుత షెడ్యూల్‌లో మార్పు ఉండదని ఎక్స్ఛేంజీలు తెలిపాయి.

ముగింపు రోజుల్లో మార్పు ప్రక్రియ సాఫీగా జరిగేందుకు వీలుగా ఎక్స్ఛేంజీలు సమగ్ర వివరాలతో కూడిన సర్క్యులర్‌ను త్వరలోనే విడుదల చేయనున్నాయి. ఎక్స్ఛేంజీల్లో అన్ని ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టుల ముగింపు రోజును మంగళవారం లేదా గురువారానికి పరిమితం చేయాలంటూ గత నెలలో సెబీ ఆదేశించింది. అలాగే, ఏదైనా కాంట్రాక్టును ప్రవేశపెట్టేటప్పుడు లేదా ముగింపు రోజును మార్చేటప్పుడు తన అనుమతి తీసుకోవాలని ఎక్స్ఛేంజీలను సెబీ కోరింది. ఆ ఆదేశాలకు అనుగుణంగా ఈక్విటీ డెరివేటివ్ కాంట్రాక్టు ముగింపు రోజుల్లో ఎక్స్ఛేంజీలు కోరిన మార్పులకు సెబీ తాజాగా ఆమోదం తెలిపింది.

# బిజినెస్

## దిగొచ్చిన పుత్తడి..

### తులంపై రూ.1,200 తగ్గుదల.. లక్ష రూపాయలకు ధర




బంగారం ధరలు దిగొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు భారీగా తగ్గాయని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.1,200 దిగొచ్చి రూ.1,00, 170గా నమోదైంది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర లక్ష రూపాయల దిగువకు పడిపోయింది. పదిగ్రాముల ధర రూ.1,100 తగ్గి రూ.99,450కి చేరుకున్నది. ఇజ్రాయిల్–ఇరాన్ దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో మదుపరులు అప్రమత్తతకు మొగ్గుచూపారని, దీంతో ప్రపంచవ్యాప్తంగా ఆభరణాలకు డిమాండ్ గణనీయంగా పడిపోయిందని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. కానీ, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. కిలో వెండి రూ.100 అందుకొని రూ.1,07,200కి చేరుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,380.65 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, వెండి 36.47 డాలర్ల వద్ద ఉన్నది. అమెరికా ఫెడరల్ రిజర్వు తన పరపతి సమీక్ష సమావేశం కంటే ముందురోజు అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టడం విశేషమని గాంధీ చెప్పారు. అంతర్జాతీయంగా రాజకీయ అనిశ్చిత పరిస్థితులు నెలకొనడం కూడా ధరలు తగ్గడానికి ప్రధాన కారణమని ఆయన విశ్లేషించారు.

# పెసరుపప్పు పకోడి..

**తయారీ విధానం**

కావలసిన పదార్థాలు
పెసరుపప్పు : ఒక కప్పు
అల్లం : ఒక అంగుళం ముక్క
పచ్చిమిర్చి : రెండు
ఉల్లిపాయ : ఒకటి
కరివేపాకు : రెండు రెమ్మలు
కొత్తిమీర తరుగు : కొద్దిగా
పసుపు : పావు టీస్పూన్
గరం మసాలా : అర టీస్పూన్
కారం : అర టీస్పూన్
జీలకర్ర : ఒక టీస్పూన్
వాము : పావు టీస్పూన్
ఉప్పు : రుచికి తగినంత
నూనె : వేయించడానికి సరిపడా

తయారీ విధానం

పెసరుపప్పును శుభ్రంగా కడిగి.. ఒక గంటసేపు నానబెట్టాలి. నీళ్లను వంపేసి.. పప్పును మిక్సీజార్‌లోకి తీసుకోవాలి. అందులో అల్లం ముక్క వేసి.. కాస్త బరకగా రుబ్బుకోవాలి. ఓ గిన్నెలో సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కరివేపాకుతోపాటు కొత్తిమీర తరుగు, జీలకర్ర, వాము, ఉప్పు, పసుపు, కారం, గరం మసాలా వేసి బాగా కలపాలి. అందులోనే మిక్సీ పట్టుకున్న పెసరుపప్పును కూడా వేసుకొని మరోసారి బాగా కలపాలి. స్టవ్‌పైన కడాయి పెట్టి.. డీప్‌ఫ్రైకి సరిపడా నూనె పోసుకోవాలి. ఆయిల్ బాగా వేడెక్కిన తర్వాత.. మంటను సిమ్‌లో పెట్టుకొని, పిండిని కొద్దికొద్దిగా తీసుకుంటూ పకోడీలుగా వేసుకోవాలి. కడాయి నిండుగా పకోడీలు వేసుకున్న తర్వాత.. మంటను మీడియం ఫ్లేమ్‌లోకి మార్చుకోవాలి. పకోడీలను గంటెతో కలుపుతూ.. రెండు వైపులా ఎర్రగా, కరకరలాడేలా వేయించుకుని వేరే ప్లేట్‌లోకి తీసుకోవాలి. వర్షం పడుతున్నప్పుడు వీటిని వేడివేడిగా.. గ్రీన్ చట్నీ లేదా టమాటా సాస్‌తో కలిపి తింటే అద్భుతంగా ఉంటాయి.



# కాజూ డ్రెస్డ్ కుకుంబర్ సలాడ్

కావలసిన పదార్థాలు:
కీరదోస: ఒకటి
జీడిపప్పులు: పది
పచ్చిమిరపకాయలు: రెండు లేదా
మిరియాల పొడి: పావు స్పూను
కొత్తిమీర: నాలుగు రెబ్బలు
ఉప్పు: రుచికి సరిపడా

తయారీ విధానం.. జీడిపప్పుల్ని ఒక గిన్నెలో వేసి వేడినీళ్లు పోసి పది నిముషాలు నానబెట్టాలి. ఇంతలో కీరదోసకాయని శుభ్రంగా కడిగి సన్నని ముక్కలుగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. పచ్చిమిరపకాయలను కూడా ముక్కలు చేసుకుని పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు జీడిపప్పు, పచ్చిమిర్చి, ఉప్పు కలిపి మిక్సీలో వేసి మెత్తగా పట్టాలి. తినే ముందు ఈ మిశ్రమాన్ని కీరదోస ముక్కల్లో వేసి బాగా కలపాలి.చివర్లో సన్నగా తరిగిన కొత్తిమీర చల్లితే కాజూ డ్రెస్డ్ కుకుంబర్ సలాడ్ సిద్ధమైనట్టే. ఇక్కడ పచ్చిమిర్చి బదులు మిరియాల పొడిని కూడా వాడుకోవచ్చు. ఆ రుచి కూడా బాగానే ఉంటుంది. ఏది వాడినా ముక్కలకు మిశ్రమాన్ని తినేముందు మాత్రమే కలపాలి. లేకపోతే నీరు నీరుగా అవుతుంది. ఇది గుర్తుంచుకుంటే చాలు!



# తీపి బోండాలు

కావలసిన పదార్థాలు

మినుప పప్పు: ఒక కప్పు, బియ్యం: పావు కప్పు, బెల్లం తురుము: అరకప్పు, యాలకుల పొడి: పావు టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా, వంటసోడా: చిటికెడు.

తయారీ విధానం.. మినుప పప్పు, బియ్యం బాగా కడిగి అయిదు గంటలపాటు నానబెట్టాలి. వీటితోపాటు బెల్లం తరుము కూడా మిక్సీలో వేసి.. నీళ్లు పోయకుండా మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమంలో యాలకుల పొడి, వంటసోడా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక పిండి మిశ్రమంతో చిన్నచిన్న బోండాలు వేసుకుని, దోరగా కాల్చుకుంటే నోరూరించే తీపి బోండాలు సిద్ధం.



## ప్రారంభమైన రైళ్ల రాకపోకలు



బెల్లంపల్లి,జూన్ 21( అక్షరం న్యూస్)
15 రోజులుగా రద్దయిన పలు రైళ్లు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. బెల్లంపల్లి-రేచిని రైల్వే స్టేషన్ల మధ్యపనుల కారణంగా ఈ నెల 5 నుంచి 20 వరకు పలురైళ్ల రాకపోకలు నిలిపివేశారు. కాగా శనివారం నుంచి పుష్ పుల్, రామగిరి, బల్లార్షా ఎక్స్ప్రెస్, సిర్పూర్ కాగజ్నగర్ రైళ్లు యథావిధిగా రాకపోకలు సాగించనున్నాయి. ఈ 15 రోజులు భాగ్యనగర్ (17233/34), ఇంటర్ సిటీ(17011/12) మంచిర్యాల వరకు రాకపోకలు సాగించాయి.

## సింగరేణి పాఠశాల స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలి....





బెల్లంపల్లి,జూన్ 21( అక్షరంన్యూస్)
కళ్యాణిఖని సింగరేణి ఉన్నత పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని సింగరేణి యాజమాన్యం నిర్వహించబోయే స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియా సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయ ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, సింగరేణి సంస్థ ఆవిర్భవించి దేశానికి వెలుగులు పంచుతూ ఉద్యోగుల కుటుంబాలు ఉన్నత శిఖరాగ్రానికి చేరడానికి విద్యా అవసరమని భావించిన అప్పటి సీఎండి బి.ఎన్.రామన్ ఆలోచనల నుండి మొట్టమొదటిగా ప్రారంభించుకున్న మందమర్రి కళ్యాణిఖని ఏరియాలోని సింగరేణి ఉన్నత (ఎయిడెడ్) పాఠశాల 50 సంవత్సరాల స్వర్ణోత్సవ ఉత్సవాలకు సిద్ధమవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఎన్ రామన్ ఆలోచనలతో పుట్టుకొచ్చిన విద్యా బోధన విధానం మధ్యలో తగ్గినప్పటికీ ప్రస్తుత చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ నేతృత్వంలో కార్పోరేట్ విద్యాసంస్థలు అందించలేని అప్గ్రేడ్ కోర్సులను అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యంగా మహిళలకు ప్రాముఖ్యతనిస్తూ వారు ఆర్థికంగా, వ్యాపార రంగంలో, విద్యారంగంలో పట్టు సాధించే విధంగా వివిధ కోర్సులను ప్రవేశపెడుతున్నారన్నారు. రియల్ ఉమెన్ ఎంపవర్మెంట్ నినాదంతో విద్యారంగంలో మహిళలను చైతన్య పరుస్తున్నారని చెప్పారు. మారుమూల ప్రాంత ప్రజలకు కూడా నామ మాత్రపు ఖర్చులతో విలువైన విద్యను అందించాలని సింగరేణి సంకల్పిస్తుందని ప్రస్తావించారు.

## పోడు వ్యవసాయం ఆదివాసీల హక్కు...

- పోడు ఉపాధి నుంచి ఆదివాసీలను దూరం చేయొద్దు..
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం /చుంచుపల్లి (పెనగడప) జూన్ 21/అక్షరం న్యూస్ - : అడవులనే నమ్ముకొని పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వలస ఆదివాసీల భూములను లాక్కొని వారికి ఉపాధి లేకుండా చేయొద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అటవీశాఖ అధికారులను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప పంచాయతి అటవీ ప్రాంతంలోని జగ్గారం, పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం, మర్రిగూడెం ఆదివాసీ గూడేలను శనివారం అయన సందర్శించిన అనంతరం జగ్గారం గ్రామంలో అటవీశాఖ, ఆదివాసీ కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సాబీర్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం బ్రతుకుదెరువుకోసం ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చిన ఆదివాసీ కుటుంబాలు పెనగడప శివారులో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని పోడు వ్యవసాయంపై జీవిస్తున్నారని, వీరికి అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములపై హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, జిల్లా అధికార యంత్రంగంపై ఉందన్నారు. చట్టం ప్రకారం ఒక్కో కుటుంబం తొమ్మిది ఎకరాలలోపే పోడు సాగుచేసుకొని జీవిస్తున్నారని, అటవీ శాఖా అధికారులు వీరిని పోడు నుంచి దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో వీరు సాగుచేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకోవడంతో మిగిలిని భూమిని నాలుగు గ్రామాలకు చెందిన 200 ఆదివాసీ కుటుంబాలు సాగుచేసుకొని జీవిస్తున్నారని, ఈ భూమిని సైతం లాక్కునే ప్రయత్నాలు చేయడం సరైంది కాదన్నారు. భూములలు లాక్కునే ప్రయత్నాలు మానుకొని స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకునే వెసులుబాటు కల్పించాలని, పోడు పట్టాలు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, కట్టా ఉదయ్, తాజుద్దీన్, కుంచం శ్రీనివాసరావు, మూతి శ్రీనివాస్, దస్తగిరి, ఖాసీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం" దరఖాస్తుల ఆహ్వానం..

- ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ....
- సింగరేణి సిఎండి ఎన్.బలరామ్




బెల్లంపల్లి,జూన్ 21(అక్షరం న్యూస్)
సివిల్స్ లో ప్రిలిమ్స్ పాసైన తెలంగాణ అభ్యర్థులు అర్హులు ఈ నెల 23వ తేదీ నుంచి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ మెయిన్స్ కు ఎంపికైన వారికి 1లక్ష రూ/- చొప్పున ఆర్థిక ప్రోత్సాహకంతొలిసారిగా సింగరేణి కార్మికుల పిల్లలకూ 1లక్ష రూ/- చొప్పున సాయం అందిస్తున్నట్లు సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ప్రకటన చేశారు.
దేశంలోనే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు ఆర్థిక ప్రతిబంధకాలను తొలగించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనతో సింగరేణి కాలరీస్ రూపొందించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నట్లు సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ శుక్రవారం పేర్కొన్నారు.
ఇందులో భాగంగా ఇటీవల విడుదలైన సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన తెలంగాణ ప్రాంత అభ్యర్థులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందించేందుకు ఈ నెల 23వ తేదీ నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.సివిల్స్ ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణులైన సింగరేణి కార్మికుల పిల్లలకు కూడా రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించనున్నట్లు వెల్లడించారు.
సింగరేణి సామాజిక బాధ్యత నిధులతో గత ఏడాది ప్రారంభించిన ఈ పథకం మంచి ఫలితాన్ని ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో ఈ ఏడాది కూడా మరింత మందికి ప్రోత్సాహం అందించేందుకు దీన్ని కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.
గత ఏడాది 140 మంది ప్రిలిమ్స్ పాసైన వారికి సాయం అందించగా.. 20 మంది మెయిన్స్ లోనూ ఉత్తీర్ణత సాధించి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని, ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి మరో లక్ష రూపాయల సాయం కూడా అందించామని, వారిలో ఏడుగురు సివిల్స్ లో సత్తా చాటారని వివరించారు.
ఈ ఏడాది కూడా వీలైనంత ఎక్కువ మంది సివిల్స్ లో విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేస్తారన్న విశ్వాసంతో అర్హులైన తెలంగాణ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు సింగరేణి వెబ్ సైట్ %ఇఇఇ.ఎఎలిఎఅఅం.ఇఎ% ను సందర్శించి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సివిల్స్ మెయిన్స్ పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులకు ఇది ఒక గొప్ప అవకాశమని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## యోగా చేయడం వలన మనసు ప్రశాంతత కలుగుతుంది ఎస్సై దీకొండ రమేష్



ఓదెల/ పెద్దపల్లి జూన్21(అక్షరం న్యూస్) అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో యోగా కార్యక్రమం పోలీసు సిబ్బందితో నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ ది కొండ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ పై దృష్టి సాధించడం వలన మనసు ఏకగ్రతపై ఉండి చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చని అన్నారు కావున రోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని రోజు యోగా చేయడం వల్ల మనసు స్థిరంగా ఉండటమే కాక మానసిక రుగుమతులు తగ్గుతాయని యోగ సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం జరుగుతుందని అదేవిధంగా శారీరకంగా దృఢంగా ఉంటుందని అదేవిధంగా యోగ అభ్యసన వలన మన జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్ పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ వీరస్వామి లక్ష్మీరాజం హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ కిషన్ కానిస్టేబుళ్లు శంకర్ శివ శంకర్ రవి హరీష్ రామకృష్ణ రాజేందర్ రాము రజిత ధనలక్ష్మి సుస్మిత పాల్గొన్నారు

## సామజిక ఆరోగ్యానికి యోగ విద్య



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్)
మండలంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖిలాషాపూర్ లో అంతర్జాతీయ శనివారం యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డాక్టర్ భారత రవీందర్ మాట్లాడుతూ యోగ విద్య సామజిక మానసిక ఆరోగ్యానికి మూలమని అన్నారు, అనంతరం యోగ శిక్ష కుడు రిటైర్డ్ ఉపాధ్యాయులు గాదె శ్రీహరి విద్యార్థులకు యోగ ప్రాముఖ్యత గురించి వివరించారు . ఇదవై ఐదు రకాల యోగసనాలను పిల్లలచే ప్రదర్శించారు, కార్యక్రమంలో స్టాఫ్ కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమం ఇంచార్జ్ టీచర్లు పంచాక్షరీ శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

## ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి కృషి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**భూ భారతి దరఖాస్తుల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి, జూన్-21 అక్షరం న్యూస్
ఆగస్టు 15 నాటికి జిల్లాలో భూ భారతి క్రింద వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షశని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలో ఎలిగేడు మినహా మిగిలిన మండలాల్లో ఉన్న 200 రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ప్రజల నుంచి భూ సమస్యల పై 15 వేల 916 దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వీటిని పరిశీలించి ఆగస్టు 15 నాటికి పరిష్కరించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో ఆయుధాలపై అవగాహన



ఓదెల/ పెద్దపల్లి జూన్21(అక్షరం న్యూస్)
డ్రగ్స్ వ్యతిరేక అవగాహన వారోత్సవాలలో భాగంగా పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు వాడే ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరికరాలను ప్రదర్శించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు కేసుల దర్యాప్తులో.. పోలీసులు ఉపయోగించే ఆయుధాలను. ఎస్సై దికొండ రమేష్ వివరించారు. ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ నెట్వర్క్ సిస్టమ్, పోలీస్ కంట్రోల్ రూమ్ పరికరాలు, కమ్యూనికేషన్ మ్యాన్ ప్యాక్ సెట్లు తో పాటు ట్రాఫిక్ నియమాల గురించి విద్యార్థులకు వివరించారు. పోలీసుస్టేషన్లో ఫిర్యాదు ఎలా చేయాలి? గురించి తెలిపారు. పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది పోలీస్ స్టేషన్లో ఎలాంటి విభాగాలు ఉంటాయి. వాటి గురించి వివరించి చెప్పారు. ఈ సందర్భంగా పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని మత్తు పదార్థాల రహిత రాష్ట్రంగా గుర్తింపు సాధించేందుకు గాను తెలంగాణ యాంటీ నార్కోటిక్ వింగ్ ఆధ్వర్యంలో నిన్నటి నుండి ఈ నెల 26వ తేది వరకు మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు అని, యువత డ్రగ్స్ (గంజాయి)కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ (గంజాయి) అలవాటు వలన ఆరోగ్యం చెడిపోయి జీవితాలు నాశనం అవుతాయని యువత నచ్చిన రంగంలో లక్ష్యాన్ని ఎంచుకొని దానిని అందుకోవడానికి కష్టపడి పని చేయాలని, అని తెలిపినారు. అనంతరం మత్తు పదార్థాల వ్యతిరేకంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు. చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పొత్కపల్లి ఎస్ఐ గారి నెంబర్ 8712656514, మరియు ఎవరైనా మత్తుపార్థాలు ఉత్పత్తి చేయడం తయారుచేయడం లేదా సరఫరా చేయడం గురించి సమాచారం తెలిస్తే ఫిర్యాదు చేయడానికి 1908 కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ గారు హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీ దీకొండ రమేష్ గారు పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ వీరస్వామి లక్ష్మీరాజం హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ కిషన్ కానిస్టేబుళ్లు శంకర్ శివ శంకర్ రవి హరీష్ రామకృష్ణ రాజేందర్ రాము రజిత ధనలక్ష్మి సుస్మిత పాల్గొన్నారు

## చొప్పదండి పట్టణం లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



చొప్పదండి /కరీంనగర్, జూన్ 21 (అక్షరం న్యూస్)
అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్కరించుకొని చొప్పదండి పట్టణంలో ఆధ్యాత్మిక, సేవా సంఘాల సమితి ఆధ్వర్యంలో శనివారం రోజు స్థానిక వివేకానంద విగ్రహం నుండి ర్యాలీగా మొదలై అయ్యప్ప గుడి వరకు తిరిగి స్థానిక చొప్పదండి జడ్పీ.హెచ్.ఎస్ స్కూల్ గ్రౌండ్ వరకు నిర్వహించారు. అనంతరం గ్రౌండ్ లో పట్టణ ప్రజలు అందరు కలిసి యోగా ఆసనాలు వేసి, యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన వివిధ సంఘాల సభ్యులకు, పట్టణ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలను ఆధ్యాత్మిక సేవా సమితి వారు తెలిపారు.

# సంపూర్ణ అక్షరాస్యత అందరి సామాజిక బాధ్యత

**అదనపు డిఆర్డిఓ రవీందర్**

పెద్దపల్లి ప్రతినిధి, జూన్ -21 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లాలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడం మనందరి సామాజిక బాధ్యతని , ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అదనపు డిఆర్డిఓ రవీందర్ తెలిపారు.

శనివారం అదనపు డిఆర్డిఓ రవీందర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సెర్ఫ్ లోని డిపిఎం లు, ఏపిఎం లు , సిసి లు మెప్మా సిబ్బందికి ఏర్పాటు చేసిన ఉల్లాస్ యాప్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిఅదనపు డిఆర్డిఓ రవీందర్ మాట్లాడుతూ,లి దేశంలో మహిళల అక్షరాస్యతలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర భాగాన సెర్ఫ్, అడల్ట్ విద్యా, తెలంగాణ ఓపెన్ స్కూల్, 2 సమగ్ర శిక్ష కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో 100% సాధించాలని కోరారు.జిల్లాలోని స్వశక్తి సంఘ మహిళలను కేంద్రంగా ముందుగా ఆక్షరాస్యులని చేయటం కొరకు ఇప్పటికే 90% సర్వే పూర్తి చేయటం జరిగిందని మరో రెండు మూడు రోజుల్లో ఈ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేసి "ఉల్లావ్" యాప్ లో ఎంట్రీ చేయాలని ఆయన కోరారు.




సర్వే పూర్తి చేసాక ప్రతి 10 మంది నిరక్షరాస్యులకు ఒక చదువుకున్న మహిళ వాలంటీర్ గా ముందుకు వచ్చి నిరక్షరాస్యులందరిని అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. అదే విధంగా చదవటం, రాయటం వచ్చిన మహిళల్ని, ఓపెన్ స్కూల్ విధానంలో 10వ తరగతి , ఇంటర్ పరీక్షలు రాయటం కొరకు ఆడ్మిషన్లు చేయించాలని ఆయన కోరారు.మహిళల కుటుంబాలలో ఉన్న 18 సంఎల కంటే తక్కువ ఉన్న దివ్యాంగుల పిల్లల వివరాల్ని కూడా ఈ సర్వేలో సేకరించి మండల కేంద్రాల్లోని "భవిత" కేంద్రాలకు అనుసంధానం చేసి వారికి ఫిజియోథెరపి, స్పీచ్ థెరఫి లాంటి సేవల్ని అందించాలని కోరారు.

ఈ కార్యక్రమాల్ని విజయవంతం చేయటం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. హైదరాబాద్లో శిక్షణ పొందిన అడల్ట్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన సిఆర్పి లు సెర్ఫ్, మెప్మా సిబ్బంది అందరికి "ఉల్లాప్" %ూజూజూ% లో ఎంట్రీ కొరకు అవగాహన కల్పించటం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ ఏపిఓ శ్రీనివాస్, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ కార్యదర్శి హన్మంత్, జిసిడిఓ కవిత, సెర్ఫ్ డిపిఎం కె.రవి లుఏపిఎం లు , సిసి లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి



ద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జూన్ 21 /అక్షరం న్యూస్ : నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ నందు ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ బావ జలాన్ని నరనరాలలో ఆదిలోనే జీర్ణించుకుపోయిన వ్యక్తుల్లో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రగన్యులని, అందుకే అతన్ని తెలంగాణపిత అని తెలంగాణ ప్రజలు కీర్తిస్తున్నారని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ నాయకులు సాధిక్ భాషా గారు మాట్లాడుతూ తొలితరం తెలంగాణ ఉద్యమకారులలో ప్రొఫెసర్ జయశంకర్ గారు మొదటి వరుసలో ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ప్రసాద్, మధుసూదన్ వెంకటేష్ గాంధీ లింగమూర్తి బాలకృష్ణ వెంకట నరసయ్య శ్రీదేవి విజయ కుమారి శాంత కుమారి గంగరాజు చంద్రలేఖ నికిత రోహిణి ప్రమోద్ శ్రీనివాస్ వెంకటేష్ తదితరు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్.**



పెద్దపల్లి టౌన్ జూన్ 21 అక్షరం న్యూస్

ఈరోజు మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ. . కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని, లేబర్ కోడ్ల రద్దుతో పాటు ఇతర డిమాండ్ల సాధనకై జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలలోని 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోట్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది. కార్మికుల సమిష్టి బేరసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది. ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని కార్మిక సంఘాలు భావించాయి.ఈ నేపథ్యంలో 2025 జూలై 9న జరిగే సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోను అమలు చేసి సమ్మెలో పాల్గొనాలని కార్మిక ఘాలు నిర్ణయించాయి.చట్ట వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్ అమలును తక్షణమే రద్దు చేయాలని, స్థానిక సంస్థలకు నిధులు కేటాయించాలని, కనీస నం రూ.26,000/-లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జూలై 9న జరిగే సమ్మెలో జిల్లాలోని మున్సిపల్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బొంకూరి సాగర్,నాయకులు శ్రీనివాస్,అన్వేష్,పవన్,తదితరులు పాల్గొన్నారు...

## ఏజెన్సీలో వసుధ సేవలు మరువలేనివి..

**..సీఐ నాగరాజు**



భద్రాద్రి ద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 21 /అక్షరం న్యూస్ : ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మరువలేనివి అని భద్రాచలం సిఐ నాగరాజు అన్నారు. భద్రాచలంలో వసుధ ఫౌండేషన్ ద్వారా వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి జారీ చేసిన చెక్కులను శనివారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం కు చెందిన ఎం ప్రసాద్ కు రూ 5 వేల చెక్కు తో పాటు శ్రావణి కి రూ .10000 చెక్కును సీఐ నాగరాజు వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు లు అందజేశారు. అదేవిధంగా పాల్వంచకు చెందిన ఎండి షఫీయా కు రూ.10,000 చెక్కును అందించారు. అనంతరం సీఐ నాగరాజు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన భద్రాచలం ఏజెన్సీలో వసుధ ఫౌండేషన్ విద్యా , వైద్య రంగాలకు అందిస్తున్న సేవలు మరువలేనివన్నారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందినవారు తాము ఎదుర్కొంటున్న సమస్యను వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకటరామరాజు దృష్టికి తేవడంతోనే ఆయన వారి పరిస్థితి గమనించి అప్పటికప్పుడు ఆర్థిక సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో సైతం వసుధ ఫౌండేషన్ ఇదే రీతిలో తమ సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

## జిల్లా ఆసుపత్రిలో చైతన్య జ్యోతి మహిళా సంఘం ద్వారా క్యాంటీన్ ప్రారంభం

**...... అదనపు డిఆర్డిఓ రవీందర్**



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ -21: అక్షరం న్యూస్

జిల్లా ఆసుపత్రిలో చైతన్య జ్యోతి మహిళా సంఘం ద్వారా క్యాంటీన్ ప్రారంభించినట్లు అదనపు డిఆర్డిఓ రవీందర్ తెలిపారు.శనివారం అదనపు డిఆర్డిఓ రవీందర్ జిల్లా ఆస్పత్రిలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటీన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా లిఅదనపు డిఆర్డిఓ రవీందర్ మాట్లాడుతూ,లి కలెక్టర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ఆహారం సరఫరా చేసేందుకు చైతన్య జ్యోతి జిల్లా మహిళా సమాఖ్య కు డైట్ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని, ఈ కాంట్రాక్ట్ 2 సంవత్సరాల పాటు ఉంటుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం రోగులకు అందించాలని అన్నారు.

అనంతరం రోగులకు అదనపు డి ఆర్ డి ఓ అల్పాహరం, లంచ్ అందించారుఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శం ఖిలాషాపురం ఎం పి పి ఎస్




పలువురి ప్రశంసలు అందుకున్న ప్రధానోపాధ్యాయులు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 21: విద్యార్థులు లేక ప్రభుత్వ పాఠశాలలు మూత పడుతున్న ప్రస్తుత తరుణంలో... పాఠశాలలు ప్రారంభమై పట్టుమని పది రోజులు కానప్పటికీ.. నూతనంగా 126 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. దీంతో శనివారం అడ్మిషన్స్ క్లోజ్డ్... బోర్డు ఏర్పాటు చేసిన సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. ఇంతకు ముందు ఈ పాఠశాలలో కేవలం 44 మంది విద్యార్థులు మా త్రమే ఉండేవారు. వీరితో కలిపి ప్రస్తుతం పాఠశాలలో 170 మంది విద్యార్థులున్నారు. పాఠశాలలో విద్యార్థులు చేరేటట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలేటి యాదవ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించి..మెప్పించడానికి ఇతనితో పాటు ఉపాధ్యాయురాళ్లు బి.రజిత. జి.రేణుక కృషి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఈ ఘనత సాధించిన ప్రధానోపాధ్యాయుడు యాదవ రెడ్డిని శభాష్ సార్..అంటూ పలువురు అభినందించారు. మరికొంత మంది విద్యార్థులు పాఠశాలలో చేరడానికి సిద్ధంగా ఉన్నప్పటికి, పాఠశాలలో తరగతి గదుల కొరత తదితర ఇబ్బందులు ఉండడం, ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు నాణ్యం ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో శనివారం నుండి అడ్మిషన్లు నిలిపివేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడుయాదవ రెడ్డి తెలిపారు.

## 112సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో యోగ డే...

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 21 /అక్షరం న్యూస్ : అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం పురస్కరించుకొని సీఆర్పీఎఫ్ 112 బెటాలియన్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువతి యువకులతో పాటు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ దీపక్ కుమార్ మాట్లాడుతూ భారతీయ ప్రాచీన సంపద యోగాసనమని అన్నారు. మానసిక ఒత్తిడి జయించటం తో పాటు శారీరక బలాన్ని కూడా యోగా అందిస్తుందని అన్నారు. యోగా ద్వారా మనల్ని మనం





నియంత్రించుకోవడంతో పాటు మన చుట్టూ ఉన్న సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతామో అధ్యయనం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. యోగ యొక్క ప్రాధాన్యతను గుర్తించి ప్రపంచ దేశాలే యోగాన్ని గుర్తించాయని విద్యార్థి దశ నుండి వృద్ధాప్యం వరకు ప్రతి ఒక్కరు యోగాసనాలు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సిబ్బంది స్థానిక పౌరులు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## బెదిరింపులకు యువకుడు బలి...

**ఉరేసుకొని ..**



పుట్టగొడుగులా పుట్టు కోస్తున్న ప్రైవేట్ చిట్ ఫండ్స్...

సొమ్ము సంకన పెట్టుకొని దుమ్మా కొడుతున్న ప్రైవేట్ చిట్ ఫండ్స్

ప్రైవేట్ ఫైనాన్సుల కంపెనీలో పని చేస్తున్న యువకులు జీవితాలు బలి..


భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూన్ 21 /అక్షరం న్యూస్ : పట్టణం రిక్షా కాలనీలో నివాసం ఉంటున్న శ్రీనివాస్ (వాసు) గతంలో చర్ల రోడ్డులో ఉన్నటువంటి కనకదుర్గ చిట్ ఫండ్ లో ఎంప్లాయిగా పనిచేశాడు కనకదుర్గ చిట్ ఫండ్ ఎత్తివేయడంతో శ్రీనివాస్ పై బెదిరింపులకు పాల్పడ్డ ఖాతాదారులు.ఒత్తిడి తట్టుకోలేక శనివారం అనగా ఈరోజు ఉదయం 12 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినాడు

# పెళ్లి తర్వాత మెగా కోడలి మొదటి సినిమా



మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కొన్ని రోజులు సినిమాలకు బ్రేక్‌నిచ్చిన విషయం తెలిసిందే. 2023లో వరుణ్ తేజ్‌తో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన లావణ్య సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అయితే పెళ్లి తర్వాత మెగా కోడలిగా రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపింది. లావణ్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం సతీ లీలావతి(). భీమిలీ కబడ్డీ జట్టు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాలపై నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో లావణ్య కోపంతో అరుస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే మూవీ భార్య భర్తలమధ్య ఉన్న అనుబంధం ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫర్‌గా బినేంద్ర మీనన్, ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య చేపడుతున్నారు. మరోవైపు లావణ్య- వరుణ్ దంపతులు త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు.

## నిర్మాతగా రామ్ పోతినేని..!



హీరోలు నిర్మాతలు అయినంత తేలికగా నిర్మాతలు హీరోలు కాలేరు. కానీ అప్పుడప్పుడు టెక్నీషియన్స్ కూడా హీరోలుగా తమ అదృష్టం పరీక్షించుకుంటూ ఉంటారు. నిజానికి దర్శకులు చాలామంది తమకు నచ్చిన కథను నిర్మాతగా మారితేనే చేయగలమనే నమ్మకంతో ప్రొడ్యూసర్స్ అవుతుంటారు. హీరోలు కూడా తమకు నచ్చిన దర్శకుడిని, నచ్చిన కథను తెర మీద చూసుకోవడానికి నిర్మాతలుగా మారుతుంటారు. అయితే కొందరు కేవలం తామే హీరోలుగా నటించడం కాకుండా కథానుగుణంగా యంగ్ టాలెంట్ నూ ప్రోత్సహిస్తూ ఉంటారు. నాని అలా 'అ', 'హిట్' చిత్రాలను నిర్మించాడు. 'హిట్ -3'లో తానే హీరోగా చేశాడు. విజయ్ దేవరకొండ కూడా తనతో 'పెళ్ళిచూపులు' సినిమా తెరకెక్కించిన దర్శకుడు తరుణ్ భాస్కర్ హీరోగా 'మీకు మాత్రమే చెబుతా' మూవీని తీశాడు. తాజాగా యంగ్ హీరో ఉస్తాద్ రామ్ పోతినేని సైతం నిర్మాతగా మారబోతున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం రామ్ కు గడ్డు కాలం నడుస్తోంది. అతని చిత్రాలన్నీ బాక్సాఫీస్ బరిలో వరుసగా ఫెయిల్ అవుతున్నాయి. 'స్కంద, డబుల్ ఇస్మార్ట్' పరాజయాల నుండి కాస్తంత కోలుకున్న రామ్ ఇప్పుడు 'ఆంధ్రా కింగ్ తాలుకా' సినిమాలో నటిస్తున్నాడు. ఆంధ్రా కింగ్ గా ఉపేంద్ర నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేమ్ మహేశ్ బాబు దీనికి దర్శకుడు. ఈ సినిమా కోసం రామ్ గీత రచయితగానూ మారాడు. అలానే త్వరలో నిర్మాత అవుతున్నాడని సమాచారం. విశేషం ఏమంటే... ఇప్పటికే తెలుగు సినిమా రంగంలో రామ్ పెద్దనాన్న రవికిశోర్ 'స్రవంతి మూవీస్' పేరుతో సినిమాలు నిర్మిస్తున్నారు. రామ్ తోనే కాకుండా ఆయన బయటి హీరోలతోనూ సినిమాలు తీస్తున్నారు. అయితే... పెదనాన్న నీడలో కాకుండా తన అభిరుచికి తగ్గట్టుగా సినిమాలు నిర్మించాలని రామ్ భావించాడట. అందుకే ఓన్ బ్యానర్ పెట్టబోతున్నాడని తెలిసింది. తొలి చిత్రం ద్వారా ఓ కొత్త దర్శకుడిని రామ్ పరిచయం బోతున్నాడట. అయితే ఈ సినిమాలో రామ్ నటిస్తాడా? వేరే వాళ్ళతో కేవలం మూవీ మాత్రం నిర్మిస్తాడా అనేది తెలియాల్సి ఉంది. 'ఆంధ్రా కింగ్ తాలుకా' మూవీ విడుదలైన తర్వాత ఓన్ బ్యానర్ కు సంబంధించిన ప్రకటన వస్తుందని తెలుస్తోంది.

# ఇంగ్లాండ్‌పై పంత్ సెంచరీ

ఇంగ్లాండ్?తో జరుగుతున్న తొలి టెస్టులో టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ రిషభ్ పంత్ అదరగొట్టాడు. 65 పరుగులతో వ్యక్తిగత స్కోర్?తో రెండో రోజు బ్యాటింగ్?కు దిగిన పంత్ అదే జోరు ప్రదర్శించాడు. మరో 35 పరుగుల జోడించి శతకం పూర్తి చేశాడు. సిక్స్?లు, బౌండరీలతో ప్రత్యర్థి బౌలింగ్?ను ధీటుగా ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలోనే 99 పరుగుల వద్ద భారీ సిక్స్?తో? టెస్టు కెరీర్?లో ఏడో సెంచరీ కంప్లీట్ చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో పంత్ ఓ అరుదైన ఘనత సాధించాడు. టెస్టు ఫార్మాట్లో భారత్ నుంచి అత్యధిక సెంచరీలు సాధించిన వికెట్ కీపర్ బ్యాటర్?గా రికార్డు కొట్టాడు. ఈ క్రమంలో టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ (6)ని అధిగమించాడు. ఈ లిస్ట్?లో మాజీ ప్లేయర్ వృద్ధిమాన్ సాహ (3) మూడో స్థానంలో ఉన్నాడు. కాగా, పంత్ సాధించిన ఏడు సెంచరీల్లో ఐదు శతకాలు వీదేశీ పిచ్?లపైనే సాధించినవే కావడం విశేషం. ఇందులో లండన్, సిడ్నీ, కేప్?టౌన్, బిర్మింగమ్, హెడింగ్లీ మైదానాల్లో పంత్ సెంచరీలు చేశారు. మిగిలిన రెండింట్లో ఒకటి అహ్మదాబాద్?లో సాధించగా, మరొకటి చెన్నైలో బాదాడు.

పంత్ టెస్టు సెంచరీల లిస్ట్

114 - ఇంగ్లాండ్ - ది ఓవల్ (2018)
159లి - ఆస్ట్రేలియా (2019)
101 - ఇంగ్లాండ్ - అహ్మదాబాద్ (2021)
100లి - దక్షిణాఫ్రికా - కేప్ టౌన్ (2022)
146 - ఇంగ్లాండ్ - బర్మింగ్ హామ్ (2022)
109 - బంగ్లాదేశ్ - చెన్నై (2024)
105లి - ఇంగ్లాండ్ - లీడ్స్ (2025)

మరోవైపు, కెప్టెన్? గిల్?తో రెండో రోజు బ్యాటింగ్?ను పంత్ ఘనంగా ప్రారంభించాడు. 127 వ్యక్తిగత స్కోర్?తో బ్యాటింగ్ కొనసాగించిన గిల్, రెండో రోజు మరో 20 రన్స్? చేశాడు. జట్టు స్కోర్ 430 వద్ద గిల్ (147) ఔటయ్యాడు. ఈ ఇద్దరూ నాలుగో వికెట్?కు 209 పరుగులు జోడించారు. ఆ తర్వాత వచ్చిన కరుణ్ నాయర్ (0) నాలుగు బంతులు ఆడి పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన మెల్?బోర్న్ టెస్టు తొలి ఇన్నింగ్స్?లో 37 బంతులు ఎదుర్కొన్న పంత్ 26 పరుగులు చేసి బోలాండ్ బౌలింగ్?లో ఔట్ అయ్యాడు. ఈ మ్యాచ్?లో క్రీజులో నిర్లక్ష్యంగా ఆడతూ అనవసరంగా వికెట్ సమర్పించాడని విమర్శలు వచ్చాయి. దీంతో అతడిపై టీమ్ఇండియా మాజీ





ఆటగాడు సునీల్ గావస్కర్ ఫైర్ అయ్యాడు. 'స్టుపిడ్, స్టుపిడ్, స్టుపిడ్! అక్కడ ఇద్దరు ఫీల్డర్లు ఉన్నారు. అయినా నువ్వు అదే షాట్ ఎంచుకున్నావు. అంతకుముందు కూడా ఇలాగే ఆడావు. కానీ అక్కడ అప్పుడు ఎవరూ లేరు. ఆ తర్వాత ఫీల్డింగ్ చూసుకోవాల్సింది. నువ్వు డీప్ థర్డ్ మేన్ వద్ద క్యాచ్ అయ్యావు. భారత్ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నువ్వు ఆ షాట్ ఆడాల్సింది కాదు. పరిస్థితులను అర్థం చేసుకుని ఆడడం ముఖ్యం. ఇది నీ నేచురల్ గేమ్ అని చెప్పకు. ఐయామ్ సారీ, ఇది నీ నేచురల్ గేమ్ అస్సలు కాదు. నువ్వు ఎంచుకున్నది అత్యంత తెలివితక్కువ షాట్. అది నీ జట్టును మరింత దెబ్బతిసింది' అని గావస్కర్ అన్నాడు. కాగా, తాజా మ్యాచ్?లో తొలి ఇన్నింగ్స్?లోనే తన ప్రదర్శనతో ఆకట్టుకోవడంతో గావస్కర్ అతడిని మెచ్చుకున్నాడు. స్టుపిడ్ అన్న తన వ్యాఖ్యలతో యూ టర్న్ తీసుకున్నాడు. తాజాగా పంత్? సూపర్ అంటూ గావస్కర్ మెచ్చుకున్నాడు. దీంతో ఎవరితోనైతే స్టుపిడ్ అనిపించుకున్నాడో, వాళ్లతోనే సూపర్ అంటూ మెచ్చుకునేలా ఆడాడని పంత్?పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## తొలి డైమండ్ లీట్ టైటిల్ గెలుచుకున్న నీరజ్ చోప్రా

రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత, భారత జావెలిన్ త్రో స్టార్ నీరజ్ చోప్రా శుక్రవారం పారిస్ డైమండ్ లీగ్ లో జర్మనీకి చెందిన జులియన్ వెబర్ ను ఓడించి రెండేళ్ల తర్వాత తన తొలి డైమండ్ లీట్ టైటిల్ ను గెలుచుకున్నాడు నీరజ్ చోప్రా. అంతకుముందు నీరజ్ చోప్రా పారిస్ డైమండ్ లీగ్ లో వరుసగా రెండు సార్లు రెండో స్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. తన మొదటి ప్రయత్నంలోనే అద్భుతమైన త్రోతో 88.16 మీటర్ల దూరం జూవెలిన్ ను విసిరి టైటిల్ ను గెలుచుకున్నాడు నీరజ్. రెండో ప్రయత్నంలోనూ 85.10 మీటర్లు విసిరాడు. దీని తర్వాత తదుపరి మూడు త్రోలు ఫౌల్స్ అయ్యాయి. చివరి ప్రయత్నంలో నీరజ్ చోప్రా 82.89 మీటర్ల దూరాన్ని ప్రయాణించాడు. పారిస్ డైమండ్ లీగ్ లో నీరజ్ చోప్రాకు ఇది మొదటి విజయం. నీరజ్ చోప్రా 2017లో జూనియర్ ప్రపంచ ఛాంపియన్ గా ఇక్కడ పాల్గొన్నాడు. ఆ సయమంలో 5వ స్థానంలో నిలిచాడు. మొదటి రౌండ్‌లో నీరజ్ చోప్రా అగ్రస్థానంలో నిలిచాడు. ఆ తర్వాత వెబర్ (87.88 మీటర్లు) ట్రినిడాడ్, టొబాగోకు చెందిన కెషోర్న్ వాల్కాట్ (80.94 మీటర్లు) ఉన్నారు. రెండవ రౌండ్‌లో వెబర్ 86.20 మీటర్లు విసిరాడు. నీరజ్ 85.10 మీటర్లు విసిరాడు. వాల్కాట్ కొద్దిగా మెరుగుపడి 81.66 మీటర్లకు చేరుకున్నాడు. అయితే, నీరజ్ మొదటి త్రో అత్యుత్తమమని నిరూపించాడు. మూడవ రౌండ్‌లో, బ్రెజిల్‌కు చెందిన డా సిల్వా 86.62 మీటర్లు విసిరి పోటీలో తన ఉనికిని చాటుకున్నాడు. అంతకుముందు, పోలాండ్‌లో జరిగిన జానస్జ్ కుసోజిన్స్కి మెమోరియల్ మీట్‌లో పురుషుల జావెలిన్ త్రో ఈవెంట్‌లో భారతదేశానికి చెందిన డబుల్ ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా 84.14 మీటర్ల ఉత్తమ ప్రయత్నంతో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ ఈవెంట్ అంతటా నీరజ్ లయలో కనిపించలేదు. చాలా ఫౌల్ త్రోలు జరిగాయి. ఈ సీజన్‌లో ఇది అతనికి మూడవ పతకం. కానీ దోహా డైమండ్ లీగ్‌లో తన ప్రదర్శనను పునరావృతం చేయలేకపోయాడు. ఆ సమయంలో, జర్మనీకి చెందిన జూలియన్ వెబర్ 86.12 మీటర్లు జావెలిన్ విసిరి బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. కానీ ఈసారి, నీరజ్ త్రో ముందు, వెబర్ నాల్గవ, ఐదవ రౌండ్లలో వరుసగా 83.13 మీటర్లు, 84.50 మీటర్ల త్రోలతో తిరిగి రావడానికి ప్రయత్నించాడు. కానీ అతను 88 మీటర్ల మార్కును దాటలేకపోయాడు. చివరి రౌండ్లో, నీరజ్ 82.89 మీటర్లు స్థిరంగా త్రో చేయగా, వెబర్ 81.08 మీటర్లు, డా సిల్వా 78.56 మీటర్లు విసిరారు. పోటీ మధ్యలో నీరజ్ ప్రదర్శన అస్థిరంగా ఉన్నప్పటికీ, అతని మొదటి త్రో నిర్ణయాత్మకంగా నిరూపించింది. అతను టైటిల్‌ను గెలుచుకున్నాడు. రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా ఇప్పుడు జూలై 5న జరగనున్న 'నీరజ్ చోప్రా క్లాసిక్' మొదటి ఎడిషన్‌లో పాల్గొంటున్నాడు. ఈ పోటీని ముందుగా మే 24న నిర్వహించాలని నిర్ణయించారు. కానీ భారత్ పాకిస్తాన్ మధ్య సరిహద్దు ఉద్రిక్తత కారణంగా జూలై 5కి వాయిదా వేశారు.



# 471 పరుగులకు ఆలౌటైన టీమిండియా

### సెంచరీలతో రాణించిన పంత్, గిల్, జైస్వాల్

### లీడ్స్ వేదికగా టీమిండియా, ఇంగ్లండ్ తొలి మ్యాచ్

ఇంగ్లండ్‌తో ఐదు టెస్టల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో టీమిండియా 471 పరుగులకు ఆలౌటైంది. రిషభ్ పంత్(178 బంతుల్లో 12 ఫోర్లు, 6 సిక్స్‌లతో 134), శుభ్‌మన్ గిల్(227 బంతుల్లో 19 ఫోర్లు, సిక్స్‌తో 147), యశస్వి జైస్వాల్(159 బంతుల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 101) సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్ టంగ్(4/86), బెన్ స్టోక్స్(4/66) నాలుగేసి వికెట్లు తీయగా.. బ్రైడన్ కార్స్ ఓ వికెట్ పడగొట్టాడు. 359/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు ఆటను కొనసాగించిన భారత్‌కు అదిరిపోయే ఆరంభమే దక్కింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు రిషభ్ పంత్, శుభ్‌మన్ గిల్ సాధికారికంగా బ్యాటింగ్ చేశారు. ముఖ్యంగా పంత్ తనదైన సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో అతను షోయబ్ బషీర్ వేసిన 100వ ఓవర్ తొలి బంతిని భారీ సిక్సర్‌గా మలిచి 145 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. 99 పరుగుల వద్ద సిక్సర్‌తో పంత్ సెంచరీ పూర్తి చేసుకోవడం గమనార్హం. ఈ సెంచరీని పంత్ తన ట్రేడ్ మార్క్ పిల్లి మొగ్గతో సెలెబ్రేట్ చేసుకున్నాడు. ఇది పంత్‌కు ఏడో సెంచరీ కాగా.. టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు బాదిన వికెట్ కీపర్‌గా చరిత్ర సృష్టించాడు. షోయబ్ బషీర్ వేసిన మరుసటి ఓవర్‌లోనే శుభ్‌మన్ గిల్ భారీ షాట్‌కు ప్రయత్నించి క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు.దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 209 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.క్రీజులోకి వచ్చిన కరుణ్ నాయర్ ఓలిపోప్ కళ్లు చెదిరే క్యాచ్‌కు డకౌట్‌గా వెనుదిరిగాడు. 8 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత టెస్ట్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన కరుణ్ నాయర్ 4 బాల్ డక్‌గా పెవిలియన్ చేరాడు. ఆ మరుసటి ఓవర్‌లోనే పంత్ ఎల్బీ కావడంతో భారత్ వరుసగా వికెట్లు కోల్పోయింది. శార్దూల్ ఠాకూర్(1) కీపర్ క్యాచ్‌గా వెనుదిరగడంతో భారత్ 454/7 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్ ఆరంభంలోనే జస్‌ప్రీత్ బుమ్రా డకౌటవ్వగా.. జడేజా రెండు బౌండరీలు బాదాడు. కానీ జోష్ టంగ్ ఓకే ఓవర్‌లో జడేజాతో పాటు ప్రసిధ్ కృష్ణను ఔట్ చేసి భారత తొలి ఇన్నింగ్స్‌కు తెరదించాడు. మైదానాన్ని మబ్బులు కమ్మేయడంతో బంతి స్వింగ్ అయ్యి బౌలింగ్‌కు అనుకూలించింది. దాంతో 41 పరుగుల వ్యవధిలోనే భారత్ చివరి 7 వికెట్లు కోల్పోయింది. అనంతరం ఇంగ్లండ్ బ్యాటింగ్‌కు దిగగా వర్షం అంతరాయం కలిగించింది.

## గిల్ సహకారంతోనే సెంచరీ చేశా

### టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్

టీమిండియా నయా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సహకారంతోనే సెంచరీ చేశానని ఓపెనర్ యశస్వి జైస్వాల్ తెలిపాడు. వికెట్ల మధ్య పరుగులు తీయడంలో గిల్ అండగా నిలిచాడని చెప్పుకొచ్చాడు. అతను ప్రశాంతంగా.. నిలకడగా అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో తన పని మరింత సులువైందని తెలిపాడు. ఇంగ్లండ్‌తో ఐదు టెస్టల సిరీస్‌లో భాగంగా లీడ్స్ వేదికగా శుక్రవారం ప్రారంభమైన తొలి టెస్ట్‌లో యశస్వి జైస్వాల్ (159 బంతుల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 101) సెంచరీతో చెలరేగాడు. అతనితో పాటు , శుభ్‌మన్ గిల్(175 బంతుల్లో 16 ఫోర్లు, సిక్స్‌తో 127 బ్యాటింగ్) కూడా సెంచరీ చేయగా.. రిషభ్ పంత్(102 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 65 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించాడు. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 85 ఓవర్లలో 3 వికెట్లకు 359 పరుగుల భారీ స్కోర్ చేసింది. కేఎల్ రాహుల్(78 బంతుల్లో 8 ఫోర్లతో 42) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. తొలి రోజు ఆట అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్స్‌తో మాట్లాడిన యశస్వి జైస్వాల్.. తన సెంచరీ క్రెడిట్ శుభ్‌మన్ గిల్‌దేనని తెలిపాడు. కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్ వరుసగా ఔటైన తర్వాత శుభ్‌మన్ గిల్, తాను ఇన్నింగ్స్‌ను నిలబెట్టి ఇంగ్లాండ్ బౌలర్లపై ఒత్తిడి తెచ్చామని తెలిపాడు.ఇది తన సెంచరీకి కలిసొచ్చిందని పేర్కొన్నాడు.'సెంచరీ చేయడం చాలా సంతోషంగా ఉంది. మా బ్యాటర్లంతా అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. ఇంగ్లండ్‌లోని వేసవికాలంతో పాటు నా బ్యాటింగ్‌ను ఆస్వాదించాను.ఈ మ్యాచ్ కోసం మేం అన్ని విధాల సిద్దమయ్యాం. గత రెండు వారాలుగా ప్రాక్టీస్ మ్యాచ్‌లతో పాటు నెట్ సెసన్స్‌లో పాల్గొన్నాం. దాంతో నేను నిలకడగా బ్యాటింగ్ చేశాను. లూజ్ బాల్స్‌ను బౌండరీకి తరలించాను.శుభ్‌మన్ గిల్ ప్రశాంతంగా ఉంటూ.. నిలకడగా బ్యాటింగ్ చేశాడు. అతని బ్యాటింగ్ అద్భుతంగా సాగింది. మిడిల్‌లో మేం చాలా మాట్లాడుకున్నాం. సెషన్ బై సెషన్ ఆడాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. గిల్‌తో బ్యాటింగ్ చేయడం బాగుంది. నేనెప్పుడూ నన్ను నేను నమ్ముకుంటాను. బాగా ఆడాలనే ఆకాంక్ష, సంకల్పంతో బరిలోకి దిగుతాను. ఈ మ్యాచ్‌లో బంతి 100 శాతం స్వింగ్ అయ్యింది. కానీ నేను నాదైన శైలిలో నిలకడగా ఆడాను. బ్యాటింగ్ సమయంలో ప్రతీ క్షణాన్ని ఆస్వాదించాను. నా సహచర బ్యాటర్లకు చెప్పేది ఒక్కటే.. బంతిని జాగ్రత్తగా గమనించి ఆడండి.'అని యశస్వి జైస్వాల్ చెప్పుకొచ్చాడు.ఈ సెంచరీతో యశస్వి జైస్వాల్ పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.

# కుబేరా సినిమాపై శేఖర్ కమ్ముల స్పందన ఇలా

ఓదర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'కుబేరా' చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ధనుష్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. నాగార్జున, జిమ్ సర్భ్ ప్రత్యేక పాత్రల్లో నటించారు. ఈ సినిమా చూసిన అభిమానులు చాలా రోజుల తర్వాత తెలుగులో ఒక మంచి సినిమా వచ్చింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ సందర్భంగా చిత్రయూనిట్ నేడు సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేసింది. మీట్‌లో నాగార్జునతో పాటు దర్శకుడు శేఖర్ కమ్ముల పాల్గొని కుబేరని హిట్ చేసినందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఈ సినిమా రన్‌టైం (181 నిమిషాలు) ఎక్కువగా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్న విషయం తెలిసిందే. సినిమా రన్‌టైం కాస్త తగ్గించి ఉంటే బాగుండేదని టాక్ వినిపిస్తుంది. అయితే ఈ విషయంపై తాజాగా స్పందించారు శేఖర్ కమ్ముల. కుబేర రన్‌టైం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కథ అనుకున్నప్పటి నుంచి రియాలిటీకి దగ్గరగా తీయాలి అనుకున్నాం.



అందుకే అల తెరకెక్కించాం. ఈ సినిమా రన్‌టైం విషయంలో కామెంట్స్ వినిపిస్తున్న మాటా నిజమే కానీ. ఎంతవరకు కత్తిరించాలో.. ఎంత చూపించాలి అనేది దర్శకుడికి అతడి టీమ్‌కి తెలియనిది కాదు. అందుకే సినిమాను కత్తిరించకుండా ఉంచాం. అప్పుడే సినిమాకి న్యాయం చేసినట్లు ఉంటుంది. ప్రేక్షకులకు సినిమా నచ్చితే రన్‌టైం గురించి ఆలోచించరంటూ శేఖర్ చెప్పుకోచ్చాడు.

## డ్రగ్స్‌పై మలయాళ ఇండస్ట్రీ కీలక నిర్ణయం

మలయాళ ఫిల్మ్ ఇండస్ట్రీలో మాదకద్రవ్యాల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై చిత్ర నిర్మాణంలో పాలుపంచుకునే ప్రతి ఒక్కరూ, డ్రైవర్ల నుండి సూపర్ స్టార్స్ వరకు, షూటింగ్ సమయంలో మాదకద్రవ్యాలను ఉపయోగించబోమని హామీ ఇస్తూ అఫిడవిట్‌పై సంతకం చేయాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధన జూన్ 26 నుండి అమలులోకి రాబోతుంది. ఇదే రోజున మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం జరుపుకోబోతున్నారు ఇటీవల చిత్ర పరిశ్రమలో చోటుచేసుకున్న డ్రగ్స్ సంబంధిత అరెస్టులు, పలువురు నటులు, సిబ్బంది సభ్యులు పట్టుబడటంతో ఈ కఠిన చర్యలకు ఉపక్రమించినట్లు ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ వెల్లడించింది. షూటింగ్ సెట్లు, లొకేషన్లు మరియు పోస్ట్-ప్రొడక్షన్ కార్యకలాపాల్లో డ్రగ్స్ లేని వాతావరణాన్ని సృష్టించడమే తమ లక్ష్యమని అసోసియేషన్ పేర్కొంది. ఈ నిర్ణయంపై ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ మలయాళ చిత్ర పరిశ్రమలోని అన్ని విభాగాలతో విస్తృతంగా చర్చలు జరిపింది. డ్రగ్స్ లేని పరిశ్రమను కోరుకుంటూ అందరూ ఈ చర్యకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అసోసియేషన్ ఆఫ్ మలయాళ మూవీ ఆర్టిస్ట్స్ కూడా ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది.


## వరుస సినిమాలతో ప్రియాంక మోహన్ బిజీ



ప్రియాంక మోహన్.. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫొటోలతో అభిమానులను మెప్పిస్తుంది. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. చీరకట్టులో అందాలు ఒలకబోస్తూ క్రేజీ ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అమ్మడి అందాలను పొగుడుతూ కామెంట్స్ చేస్తున్నారు.

## నిహారికకు ఇష్టం లేకుండా పెళ్లి చేశాం.. : నాగబాబు






మెగా బ్రదర్ నాగబాబు ప్రస్తుతం ఒక పక్క రాజకీయాలతో బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారాడు. ఇక చాలా రేర్ గా యూట్యూబ్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చే నాగబాబు తాజాగా ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లల గురించి మాట్లాడాడు. నాగబాబుకు కొడుకు వరుణ్ తేజ్, కూతురు నిహారిక ఉన్నారు. ముకుంద సినిమాతో వరుణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మంచి వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వరుణ్ తనకంటూ అభిమానులను సంపాదించుకున్నాడు. ఏడాది క్రితం హీరోయిన్ లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్న వరుణ్ కొన్నేళ్లుగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రస్తుతం వరుణ్ ఒక కొరియన్ హర్రర్ కథ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తున్నాడు. నిహారిక కొణిదెల.. మెగా కాంపౌండ్ నుంచి ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఏకైక వారసురాలు. ఒక మనసు సినిమాతో ఆమె టాలీవుడ్ కు పరిచయమైంది. అయితే మొదటి సినిమాతోనే విమర్శలు అందుకున్న నిహారికఆ తరువాత పలు సినిమాల్లో నటించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ట్రోలింగ్ గురవుతుంది అనుకున్నారో.. లేక విజయం అందుకోదేమో అనుకున్నారో తెలియదు కానీ, మెగా ఫ్యామిలీ నిహారికకు పెళ్లి చేసేసింది. చిరంజీవి ఫ్రెండ్ కొడుకు అయిన జొన్నలగడ్డ చైతన్యతో నిహారిక వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. నిహారిక – చైతన్య కలకాలం కలిసి ఉంటారు అనుకున్న మెగా ఫ్యాన్స్ కు నిరాశ ఎదురయ్యింది. ఆ జంట విభేదాల వలన విడాకులు తీసుకొని విడిపోయారు. దీంతో నిహారిక మరోసారి ట్రోలింగ్ కు గురైంది. కావాలనే నిహారిక అత్తవారింటిని వదిలేసి వచ్చిందని, పబ్ వివాదం ఆ జంటను వేరు చేసిందని రకరకాలుగా వార్తలు పుట్టుకొచ్చాయి. ఇలాంటివేమీ పట్టించుకోని నిహారిక ప్రస్తుతం నిర్మాతగా మారి మొదటి సినిమాతోనే గద్దర్ అవార్డును సొంతం చేసుకుంది. తాజాగా నాగబాబు తన కూతురు నిహారిక పెళ్లి గురించి మాట్లాడుతూ ..' నిహారిక పెళ్లి విషయంలో మేము పొరపాటు చేసాం. మేము వారిని ప్రోపర్ గా జడ్జ్ చేయలేకపోయాము. వారికి సింక్ అవ్వలేదు. మ్యూచువల్ గా ఇద్దరు విడిపోయారు. ప్రస్తుతం తను ప్రొడక్షన్ హౌస్ స్థాపించి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. ఏదో ఒకరోజు తను వేరొక అబ్బాయిని కలుస్తుంది. పెళ్లి చేసుకుంటుంది. అంతే. ఈసారి మాత్రమే కాదు నేనెప్పుడూ కూడా పిల్లల విషయాల్లో ఇన్వాల్వ్ అవ్వాలనుకోలేదు.నిహారిక పెళ్లి.. అబ్బాయిని చూపించింది మేమే తప్పు.. ఆమె మద్దతుతో మేము చేయలేదు. మేము చెప్పాము.. ఓకే అన్నట్లు అంతే. ఇష్టంతోనే పెళ్లి చేసుకుంది కానీ, అది తన స్వంత ఇష్టం కాదు. ఇప్పుడు ఒక అబ్బాయి అమ్మాయి కలిసి పెళ్లి చేసుకున్నారు.. వారు జీవితాంతం కలిసి ఉండాలా వద్దా అనేది వాళ్ల జడ్జిమెంట్. వాళ్లు వద్దనుకున్నారు.. విడిపోయారు. నేనెప్పుడూ వారి మధ్య సిమెంట్ వెయ్యడం కానీ, నిప్పు అంటించడం కానీ చేయలేదు. చేయను కూడా. నిహారికకు అడిగాను. ఆమె విడిపోతాను అంది. ఓకే అని చెప్పాను. మర్యాదపూర్వకంగానే విడిపోయారు. ఇప్పుడు తను తన జీవితాన్ని సంతోషంగా గడుపుతుంది' అని చెప్పుకొచ్చాడు.

## రికార్డు నెలకొల్పిన బంగ్లాదేశ్ కెప్టెన్

బంగ్లాదేశ్ క్రికెట్ జట్టు కెప్టెన్ నజ్ముల్ హుస్సేన్ షాంటో చరిత్ర సృష్టించాడు. శ్రీలంకతో గాలెలో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో కూడా అద్భుతంగా ఆడి సరికొత్త నెలకొల్పాడు. జూన్ 17న మొదలైన టెస్ట ఇవాళ ఐదోరోజు సాగుతోంది. రెండు జట్ల మధ్య ఆసక్తికరమైన పోరు నెలకొంది. బంగ్లాదేశ్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 495 రన్‌లు చేసింది, ఇందులో షాంటో 148 పరుగులు చేశాడు. శ్రీలంక జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 485 పరుగులకు ఆలౌటైంది. రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 285/6తో డిక్లేర్ చేసింది. ఇందులో షాంటో మరో శతకం (104 పరుగులు) చేశాడు. ఈ రెండు శతకాలు ఆయన కెరీర్‌లో ఒక పెద్ద మైలురాయిగా చెప్పవచ్చు. ఈ రెండు సెంచరీలతో నజ్ముల్ హుస్సేన్ షాంటో బంగ్లాదేశ్ కెప్టెన్‌లలో ఒక టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో శతకాలు చేసిన బంగ్లాదేశ్ కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు. ఇంతకు ముందు ఈ రికార్డును ఎవరూ సాధించలేదు. షాంటో మొదటి ఇన్నింగ్స్‌లో 148 రన్‌లు రెండో ఇన్నింగ్స్‌లో 104 పరుగులు చేసి ప్రత్యర్థులకు బిగ్ టార్గెట్ డిసైడ్ చేశాడు. ఈ రికార్డు ఆయన బ్యాటింగ్ నైపుణ్యాన్ని, ఒత్తిడి సమయంలో ఆట తీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. షాంటో ఈ మ్యాచ్‌లో తన బ్యాటింగ్‌తో అందరినీ ఆకర్షించాడు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆయన 279 బంతులు ఆడి 148 రన్‌లు చేశాడు.

## నా బాడీ నా ఇష్టం : శృతిహాసన్



కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్ట్రబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609